జాతీయ తెలుగు దినపత్రిక

RNI - TGTEL/25/A0348

# సందేశం టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు

తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికీ అవకాశం కలదు


ఎడిటర్ : 90520 45435

PUBLISHED: TG & AP　సంపుటి : 1　సంచిక: 151　సోమవారం　27 అక్టోబరు– 2025　పేజీలు : 8　వెల 2 /-

Published from :Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.

## మొంథా తుపాన్.. అధికార యంత్రాంగం అప్రమత్తం: సీఎం చంద్రబాబు

అమరావతి, అక్టోబర్ 26(సందేశం టైమ్స్) : మొంథా తుపాన్ ప్రభావం ఆంధ్రప్రదేశ్ పై ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. మంత్రులు, కలెక్టర్లు, ఎస్పీలతోపాటు ఉన్నతాధికారులందరూ అన్ని శాఖల సమన్వయంతో పనిచేసేలా సన్నద్ధం చేశామని చెప్పారు. జిల్లాలకు అవసరమైన నిధులు అందుబాటులో ఉంచి.. ప్రత్యేక అధికారులను నియమించామని వివరించారు .విద్యుత్, తాగునీరు, రవాణా సేవలకు ఎటువంటి అంతరాయం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. అలాగే వర్షం తీవ్రత, తుపాన్ ప్రభావానికి సంబంధించిన సమాచారాన్ని నేరుగా ప్రజలకు పంపడం ద్వారా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపడుతున్నామని ఆయన పేర్కొన్నారు.అధికార యంత్రాంగానికి, ప్రభుత్వానికి సహకరించాలని ఈ సందర్భంగా ప్రజలకు సీఎం చంద్రబాబు సూచించారు. తుపాన్ ప్రభావిత ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి.. అక్కడ అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించామన్నారు. ఈ మేరకు ఎక్స్ ఖాతా వేదికగా సీఎం చంద్రబాబు మొంథా తుఫాన్ నేపథ్యంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు.బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం మరింత బలపడి మొంథా తుఫాన్‌గా మారే అవకాశం ఉందని అమరావతిలోని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ తుఫాన్ కాకినాడ సమీపంలో తీరం దాటే అవకాశం ఉందని తెలిపింది. ఈ తుఫాన్ ప్రభావంతో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని.. అలాగే బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని వెల్లడించింది. తుపాన్ కారణంగా సహాయక చర్యలు చేపట్టేందుకు జిల్లాలకు ప్రత్యేక అధికారులను ఇప్పటికే ప్రభుత్వం నియమించింది.ఇక అక్టోబర్ 30వ తేదీ వరకు ప్రభుత్వ ఉద్యోగులు సెలవులను రద్దు చేసింది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాల్లో కంట్రోల్ రూములు ఏర్పాటు చేశారు. తుపాన్ కారణంగా ఎవరికి



ఎటువంటి సమస్య ఎదురైనా.. సహాయం కోసం కంట్రోల్ రూమ్‌లను సంప్రదించాలని ప్రజలకు ప్రభుత్వం సూచించింది. మూడు రోజుల వరకు అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దని తీర ప్రాంత ప్రజలను ఉన్నతాధికారులు విజ్ఞప్తి చేశారు.

## పవన్‌ను.. కలవాలనుంది, అపాయింట్మెంట్ ఇస్తారా: గ్రంధి శ్రీనివాస్

అమరావతి, అక్టోబర్ 26(సందేశం టైమ్స్) : భీమవరం వైసీపీ మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ హాట్ కామెంట్స్ చేశారు. భీమవరం నియోజకవర్గం రాష్ట్రవ్యాప్తంగా పేకాటలో చర్చనీయాంశం అయ్యిందన్న గ్రంధి.. దీనిపై పవన్ కళ్యాణ్ స్పందించడం హర్షనీయమన్నారు. 'పవన్ కళ్యాణ్.. మిమ్మల్ని కలిసి అన్నీ చెప్పాలని ఉంది. నాకు అపాయింట్మెంట్ ఇస్తారో లేదో తెలియదు' అని గ్రంధి శ్రీనివాస్ ఇవాళ(ఆదివారం) భీమవరంలో మీడియా ముఖంగా కోరారు. 2019 ఎన్నికల్లో గ్రంధి శ్రీనివాస్ వైసీపీ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి జనసేనాని పవన్ కళ్యాణ్ పై విజయం సాధించిన సంగతి తెలిసిందే.ఇక, భీమవరంలో జరుగుతున్న పలు అంశాలపైనా గ్రంధి స్పందించారు. 14 నెలలుగా క్లబ్ నుంచి డబ్బు వసూలు చేస్తున్న వాళ్లు.. రెండు నెలలుగా ఆదాయం రాకపోవడంతో పోలీసు అధికారిని టార్గెట్ చేశారని చెప్పారు. సదరు పోలీస్ అధికారి మీద పవన్




కళ్యాణ్ కు ఫిర్యాదు చేయడం చాలా దారుణమని గ్రంధి వ్యాఖానించారు. పోలీసు అధికారి పేకాట ఎప్పుడు ఆపాడో.. అప్పుడు వాళ్లకు వ్యతిరేకం అయ్యాడని గ్రంధి చెప్పుకొచ్చారు.'కొత్త ప్రభుత్వం వచ్చి 16 నెలలు అయ్యింది. పోలీసులు రెండు నెలలుగా పేకాట క్లబ్ లు ఆపేశారు. 14 నెలలుగా భీమవరం క్లబ్ లలో పేకాట జరిగింది. ప్రజాప్రతినిధి, అధికార కూటమికి చెందిన వ్యక్తి ప్రతి క్లబ్ నుంచి రూ.10 లక్షలు తీసుకుంటున్నాడని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఒక్కో బ్రాందీ షాపు నుంచి నెలకు రూ.4.5 లక్షలు తీసుకుంటున్నారని అనుకుంటున్నారు' అని గ్రంధి వెల్లడించారు.

## కరూర్ తొక్కిసలాట కేసు.. అధికారికంగా సీబీఐ చేతికి



అమరావతి, అక్టోబర్ 26(సందేశం టైమ్స్) :తమిళనాడులోని కరూర్‌లో టీవీకే ప్రచార సభలో జరిగిన తొక్కిసలాట కేసు దర్యాప్తును సీబీఐ అధికారికంగా చేపట్టింది. రాష్ట్ర పోలీసుల ఎఫ్ఐఆర్‌ను తిరిగి నమోదు చేసి, స్థానిక కోర్టుకు సమాచారం అందించింది. టీవీకే జనరల్ సెక్రటరీ బస్సీ ఆనంద్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ నిర్మల్ కుమార్ పేర్లను చేర్చింది. టీవీకే సుప్రీం కోర్టును ఆశ్రయించి, సీబీఐ దర్యాప్తునకు ఆదేశించడంతో ఈ పరిణామం చోటుచేసుకుంది.

## పరకామణి వ్యవహారంలో నిందితులను వదిలిపెట్టం.. భానుప్రకాష్ వార్నింగ్

అమరావతి, అక్టోబర్ 26(సందేశం టైమ్స్) :: పరకామణి వ్యవహారం లో నిందితులను వదిలిపెట్టమని తిరుమల తిరుపతి పాలక మండలి సభ్యులు భానుప్రకాష్ రెడ్డి హెచ్చరించారు. జగన్ హయాంలో కొంతమంది రాజకీయ నేతల అండదండలు చూసుకొని వేంకటేశ్వరస్వామి సొమ్ములు కాజేశారని ఆరోపించారు. శ్రీవారికి భక్తులు కానుకగా ఇచ్చిన సొమ్మును కాజేసిన దొంగను పట్టుకోకుండా.. ఇంకొందరూ వ్యక్తులు కలిసి కాజేశారని మండిపడ్డారు. ఈ వ్యవహారంలో తనను, తన కుటుంబాన్ని టార్గెట్ చేశారని ఫైర్ అయ్యారు భానుప్రకాష్ రెడ్డి.పరకామణి వ్యవహారాన్ని ఏపీ ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుందని చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో దొంగలను పట్టుకుంటామని హెచ్చరించారు. అయితే,




పరకామణి వ్యవహారం గురించి మాట్లాడుతున్న సందర్భంలో ఆయన కన్నీరు పెట్టుకున్నారు. తాను టీటీడీలో రేపు ఉంటానో, ఉండనో తెలియదని చెప్పుకొచ్చారు. పరకామణి వ్యవహారంలో మీడియా సమావేశం పెట్టకుండా కొంతమంది తనపై విపరీతమైన ఒత్తిడి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు భాను ప్రకాష్ రెడ్డి.

## ఆ మూడు రోజులు తీవ్ర గాలులు, అత్యంత భారీ వర్షాలు ఉంటాయి: మంత్రి అనిత

### రాష్ట్రానికి పొంచి ఉన్న 'మొంథా' తుపాను ప్రమాదం

- విపత్తుల నివారణపై మంత్రి అనిత ఉన్నతస్థాయి సమీక్ష
- ఈ నెల 27, 28, 29 తేదీల్లో అత్యంత భారీ వర్షాల సూచన
- అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం ఆదేశం
- లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచన
- మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లవద్దని హెచ్చరిక జారీ



అమరావతి, అక్టోబర్ 26(సందేశం టైమ్స్) :ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 'మొంథా' తుపాను ప్రమాదం పొంచి ఉన్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. తుపాను సన్నద్ధతపై రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి అనిత ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో స్పెషల్ సీఎస్ సాయి ప్రసాద్, పోలీస్, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ ఉన్నతాధికారులు, వివిధ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) ఎండీ ప్రఖర్ జైన్, రాబోయే 'మొంథా' తుపాను గమనం, తీవ్రత, దానివల్ల ప్రభావితమయ్యే జిల్లాల వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. తుపాను ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశం ఉన్నందున, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ సంసిద్ధంగా ఉండాలని మంత్రి అనిత ఆదేశించారు.

ముఖ్యంగా ఈ నెల 27, 28, 29 తేదీల్లో రాష్ట్రంలో తీవ్రమైన గాలులతో పాటు అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. ఈ నేపథ్యంలో ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. "లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందుగానే గుర్తించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలి. తీర ప్రాంత ప్రజలను నిరంతరం అప్రమత్తం చేయాలి. మత్స్యకారులు ఎవరూ సముద్రంలోకి వేటకు వెళ్లకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలి" అని మంత్రి అనిత స్పష్టం చేశారు.తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యల కోసం ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచాలని, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. ప్రభుత్వం అన్ని విధాలుగా సిద్ధంగా ఉందని, ప్రజలు కూడా అధికార యంత్రాంగానికి సహకరించి, సురక్షితంగా ఉండాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## వైసీపీకి బిగ్ షాక్.. టీడీపీలోకి భారీగా చేరికలు



అమరావతి, అక్టోబర్ 26(సందేశం టైమ్స్) : నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. 26, 38వ డివిజన్లకు చెందిన నాయకులు, వందలాదిమంది కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేశారు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, రూరల్ టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో వీరంతా తెలుగుదేశం పార్టీలో చేరారు. రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో, నెల్లూరు రూరల్ ఎంప్లాయిస్ పెన్షన్స్ వింగ్ అధ్యక్షులు కనకట్ల మోహన్ రావు, నాయకుడు సందాని బాషా ఆధ్వర్యంలో చేరికలు జరిగాయి.

## వైసీపీ సోషల్ మీడియా యాక్టివిస్ట్ అరెస్ట్

అమరావతి, అక్టోబర్ 26(సందేశం టైమ్స్) :జగ్గయ్యపేట మండలం మల్కాపురం గ్రామానికి చెందిన సోషల్ మీడియా కార్యకర్త అంబోజి వినయ్‌ను కూటమి నేతల ఫిర్యాదుతో పోలీసులు అరెస్ట్ చేశారు. డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు ఫిర్యాదు మేరకు ఆదివారం తెల్లవారుజామున హైదరాబాద్‌లో ఉన్న వినయ్‌ను ఏపీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ అరెస్టును ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్, జగ్గయ్యపేట ఇన్‌ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు ఖండించారు.

## తుఫాన్ ఎఫెక్ట్.. పలు జిల్లాల్లో స్కూళ్లకు సెలవులు

అమరావతి, అక్టోబర్ 26(సందేశం టైమ్స్) : మొంథా తుఫాన్ ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో స్కూళ్లకు సెలవులు ప్రకటించారు. పరిస్థితిని బట్టి సెలవుల్లో మార్పులు, చేర్పులు ఉంటాయని అధికారులు తెలిపారు. తూ.గో., అన్నమయ్య, ఏలూరు, కడప, విశాఖ జిల్లాల్లో 27, 28న సెలవులు, కృష్ణా, బాపట్ల, గుంటూరు, అనకాపల్లి జిల్లాల్లో 27, 28, 29న సెలవులు, కాకినాడ జిల్లాలో 27, 28, 29, 30, 31న సెలవులు, పల్నాడు జిల్లాలో 27న, బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 28, 29 తేదీల్లో సెలవులు ఉంటాయని వెల్లడించారు.

## కర్నూలు బస్సు ప్రమాదం వెలుగులోకి కొత్త కోణం

అమరావతి, అక్టోబర్ 26(సందేశం టైమ్స్) : కర్నూలు–హైదరాబాద్ జాతీయ రహదారిపై ఇటీవల ఘటించిన భయంకరమైన బస్సు ప్రమాదంలో మరో విషాదపు నిజం వెలుగులోకి వచ్చింది. ప్రమాదంలో మరణించిన బైకర్ శివశంకర్ పై అతని స్నేహితుడు ఎర్రిస్వామి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో శివశంకర్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమని వివరించారు.

# హుజూర్నగర్‌లో మెగా జాబ్ మేళా -
# 3041 మందికి ఉద్యోగ నియామక పత్రాలు



సూర్యాపేట, అక్టోబరు26: హుజూర్నగర్ పట్టణంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా ద్వారా 40 వేల మంది యువత ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకోగా, అందులో 20,463 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూకు హాజరయ్యారు. వీరిలో 3,041 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు రాష్ట్ర నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ ????? రెడ్డి తెలిపారు.

శనివారం సాయంత్రం హుజూర్నగర్‌లోని తన క్యాంప్ కార్యాలయంలో మాట్లాడిన మంత్రి శ్రీఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, విభాగాల వారీగా ఇంటర్వ్యూకు హాజరైన అభ్యర్థులు, ఎంపికైన వివరాలు తెలిపారు:

- ఐటీ, ఎడ్యు టెక్నాలజీ %ఙ% స్కిల్స్ ట్రైనింగ్ విభాగంలో 5,547 మంది ఇంటర్వ్యూకు హాజరై, 827 మంది ఎంపిక, 370 మంది షార్ట్‌లిస్ట్.
- సర్వీస్, మొబైల్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ విభాగంలో 3,850 మంది ఇంటర్వ్యూకు హాజరై, 391 మంది ఎంపిక, 804 మంది షార్ట్‌లిస్ట్.
- మాన్యుఫాక్చరింగ్ %ఙ% టెక్నికల్ రంగంలో 4,520 మంది ఇంటర్వ్యూకు హాజరై, 610 మంది ఎంపిక.
- బ్యాంకింగ్, ఫైనాన్స్ %ఙ% ఇన్సూరెన్స్ విభాగంలో 2,440 మంది ఇంటర్వ్యూకు హాజరై, 713 మంది ఎంపిక.
- ఫార్మా, హెల్త్‌కేర్ %ఙ% హాస్పిటాలిటీ విభాగంలో 2,167 మంది ఇంటర్వ్యూకు హాజరై, 210 మంది ఎంపిక, 195 మంది షార్ట్‌లిస్ట్.
- ఆటోమొబైల్స్ రంగంలో 952 మంది ఇంటర్వ్యూకు హాజరై, 102 మంది ఎంపిక, 154 మంది షార్ట్‌లిస్ట్.
- లాజిస్టిక్స్ ఎయిర్‌పోర్ట్ విభాగంలో 1,047 మంది ఇంటర్వ్యూకు హాజరై, 188 మంది ఎంపిక, 10 మంది షార్ట్‌లిస్ట్.

మొత్తంగా, 3,041 మంది ఉద్యోగల కోసం ఎంపిక కాగా, 1,533 మంది అభ్యర్థులు షార్ట్‌లిస్ట్ అయ్యారు. మొత్తం 4,574 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో సంతోషంగా ఉందని మంత్రి అన్నారు.అనివార్య కారణాల వల్ల ఆదివారం నిర్వహించాల్సిన జాబ్ మేళా వద్దనినట్లు, ఈ కార్యక్రమాన్ని తరువాత తేదీలో నిర్వహిస్తామని ఆయన చెప్పారు.‘‘గ్రామీణ ప్రాంత యువత ఇంజినీరింగ్ చదివి, హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లి ఉద్యోగాలు పొందడంలో సులభతలు లేవని తెలిసింది. అందుకే కార్పొరేట్ కంపెనీలను హుజూర్నగర్‌కు తీసుకురావడం జరిగింది’’ అని మంత్రి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామరావు, చింతల లక్ష్మీనారాయణ రెడ్డి, తన్నీర్ మల్లిఖార్జున్, దొంగరి వెంకటేశ్వర్లు, కొత్త శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.ఒకటి నల్గొండ జిల్లా ప్రజాప్రతినిధులు, కలెక్టర్, ఎస్పీ, అన్ని శాఖల అధికారులకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.

# నారాయణఖేడ్ డిపో మేనేజర్ మల్లేశయ్యకు బదిలీ
# వరంగల్ డిపో మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరణ





సందేశం టైమ్స్ :సంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 25 నారాయణఖేడ్ ఆర్టీసీ డిపో మేనేజర్‌గా పనిచేసిన మల్లేశయ్య గారికి బదిలీగా వరంగల్ డిపో మేనేజర్‌గా నియామకం జరిగింది. ఈ సందర్భంగా ఆయన వరంగల్‌లో డ్యూటీ బాధ్యతలు స్వీకరించారు.వరంగల్ రీజినల్ మేనేజర్ విజయ భాను మల్లేశయ్య గారిని సన్మానించి, కొత్త పదవిలో విజయవంతమైన బాధ్యతల నిర్వహణకు శుభాకాంక్షలు తెలిపారు. డిపో సిబ్బంది అందరూ మల్లేశయ్య గారిని ఆప్యాయంగా పలకరించి, అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా మల్లేశయ్య మాట్లాడుతూ, సంస్థ అభివృద్ధి కోసం కృషి చేస్తానని, సిబ్బంది సహకారంతో మెరుగైన సేవలు అందిస్తానని తెలిపారు.

# చివరి గింజ వరకు కొంటాం

- వరి ధాన్యం కొనుగోలు కేంద్రలు ప్రారంభించిన
- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి



సందేశం టైమ్స్: సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి అక్టోబర్ 26 : ప్రభుత్వం వరి ధాన్యం చివరిగింజ వరకూ కొనుగోలు చేస్తుందని మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి స్పష్టం చేశారు. నర్సాపూర్ నియోజకవర్గం శివంపేట్ మండలంలోని కొంతన్ పల్లి, ఉసిరిక పల్లి, రత్నాపూర్, సీతారాం తండా, అల్లిపూర్ మరియు పిల్లుట్ల, గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా సుహాసిని రెడ్డి మాట్లాడుతు రైతులు పంట ఉత్పత్తులను దళారులకు విక్రయించి నష్టపోకుండా కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలన్నారు. ధాన్యం తూకంలో అధికంగా తరుగు తీసుకుంటే మిల్లర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ధాన్యం విక్రయించేందుకు ఎవరికి డబ్బులు ఇవ్వవద్దని సూచించారు.

ఈ కార్యక్రమంలో చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి, మధు యాదవ్, వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు బండారి గంగాధర్, సోనీ రావినాయక్ , డైరెక్టర్ అంజిరెడ్డి, హొంపెంట గౌడ్, వందన మౌనిక రాము , నాయకులు, పెద్ద ఎత్తున రైతులు వివిధ గ్రామల ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 26అక్టోబర్ సంగారెడ్డి జిల్లా: నారాయణఖేడ్ మండలం చాప్ట గ్రామానికి చెందిన ర్యాకల్ గోవర్ధన్ రెడ్డి నూతనంగా నిర్మించిన ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు గ్రామ పార్టీ అధ్యక్షులు సంతోష్ రెడ్డి, అశోక్ రెడ్డి, సుధాకర్ రెడ్డి రాంగొండ హన్మారెడ్డి వీరన్న శంకర్ నాయక్ తదితరులు ఉన్నారు.

# మృతిడి కుటుంబానికి పరామర్శ.

**అంతిమ సంస్కారాలకు 10రూపాయలు ఆర్థిక సాయం.**
**అందించిన యువ నాయకుడు ఒగ్గు సాయికుమార్ యాదవ్**





సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 26అక్టోబర్ సంగారెడ్డి జిల్లా: అందోల్ మండల్ నేరేడు గుంట గ్రామంలో గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్న వడ్డే దశరథ్ ఈరోజు మరణించాడు అది తెలుసుకున్న గ్రామ యువ నాయకుడు ఒగ్గు సాయికుమార్ యాదవ్ వారి కుటుంబానికి పరామర్శించి అంతిమయాత్రలు పాల్గొని, వారికి ఆర్థిక సాయం అందజేశాడు. మీ కుటుంబానికి ఎలాంటి ఆపద వచ్చినా ఒక ఇంటికి పెద్ద కొడుకులా మిమ్మల్ని మీ కుటుంబానికి అండగా ఉంటాను అని భరోసా ఒగ్గు సాయికుమార్ యాదవ్ ఇచ్చాడు.

# కూలిన ఇల్లు





సందేశం టైమ్స్ :సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి అక్టోబర్ 26: ఈరోజు మెదక్ జిల్లా శివంపేట్ మండల పిల్లుట్ల గ్రామంలో ఈ సంవత్సరం భారీ వర్షాల కారణంగా ఇండ్లు కూలిపోయిన కుటుంబాలు కమ్మరి భాస్కర్.కమ్మరి రాజయ్య. కమ్మరి సురేష్.కుటుంబాలను పరామర్శించిన మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి గారు. ప్రముఖ సంఘ సేవకులు కాంగ్రెస్ నాయకులు బండారి గంగాధర్ వారి కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శ్రీ గౌరవ ఎనుముల రేవంత్ రెడ్డిగారు ఏర్పాటు చేసినటువంటి ఇండ్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తానని భరోసా ఇవ్వడం జరిగింది.. మీ కుటుంబాలకు ఎప్పుడు అండగా ఉంటానని మాట ఇవ్వడం జరిగింది. ఇండ్లు లేనివారు ప్రభుత్వం నుంచి వచ్చేటటువంటి రెండో విడత ప్రజాపాలన దరఖాస్తు చేసుకున్న వారికి ఇందిరమ్మ ఇండ్లు జాబితాలో ఉన్న వారికి అందే లాగా నా సహాయ సహకారాలు నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటానని మాట ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బండారి కిష్టయ్య. బండారి నాగేష్. పిల్లి అంజయ్య. గుల్లయ్య గారి రాములు.బోను లింగం. పిల్లి వెంకటయ్య. కమ్మరి నాగరాజు. బండారి సాయి కిరణ్. కమ్మరి మధుసూదన్. పిల్లి మణికంఠ. తదితరులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మృతిడి కుటుంబానికి పరామర్శ.

- **అంతిమ సంస్కారాలకు ఆర్థిక సాయం అందించిన**
- **యువ నాయకుడు ఒగ్గు సాయికుమార్ యాదవ్**



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 26అక్టోబర్ సంగారెడ్డి జిల్లా: అందోల్ మండల్ నేరేడు గుంట గ్రామంలో గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్న గద్దం కృష్ణ హఠాత్తుగా ఈరోజు మరణించాడు అది తెలుసుకున్న గ్రామ యువ నాయకుడు ఒగ్గు సాయికుమార్ యాదవ్ వారి కుటుంబానికి పరామర్శించి అంతిమయాత్రలు పాల్గొని, వారికి ఆర్థిక సాయం అందజేశాడు. మీ కుటుంబానికి ఎలాంటి ఆపద వచ్చినా ఒక ఇంటికి పెద్ద కొడుకులా మిమ్మల్ని మీ కుటుంబానికి అండగా ఉంటాను అని భరోసా ఒగ్గు సాయికుమార్ యాదవ్ ఇచ్చాడు.

# సంపాదకీయం

## పర్యావరణ స్వచ్ఛత ధార్మిక కర్తవ్యం

నింగిలో కాంతి పుంజాలు, ఆకాశాన్ని బద్దలు కొట్టే శబ్దరావాలు... దీపావళి నడి రేయి.. అయినా ఎడతెగని టపాసుల మోతలు... నిద్ర పట్టడం లేదు, విసుగు కమ్మేస్తోంది. సమీపంలో ఉన్న ఒక పోలీస్ స్టేషన్‌కు ఫోన్ చేశాను. 'అర్ధరాత్రి దాటిపోయింది. టపాకాయలు ఇంకా పేలుతూనే ఉన్నాయి. సుప్రీం కోర్టు నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం, నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చర్య తీసుకుంటారా?' ఆవలివైపు నుంచి అలసట ధ్వనిస్తున్న గొంతు వినిపించింది: 'మా ప్రయత్నం మేము చేస్తున్నాం, అయితే ప్రజలు మా మాట వినడం లేదు'. ఆ రాత్రి డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్ పట్ల జాలి కలిగింది. పౌరులు లెక్క చేయనప్పుడు, రాత్రి పది తరువాత టపాసులు కాల్చకూడదన్న కోర్టు ఆదేశాన్ని వారు ఎలా అమలుపరచగలరు? మరుసటి ఉదయం యథావిధిగా, చెంతనే ఉన్న ఒక ఉద్యానవనంలో వ్యాహ్యాళికి వెళ్లాను. చల్లనిగాలి, కాదు, విషతుల్య వాయువును శ్వాసిస్తూ నడుస్తున్నాను. శరదృతువు ఉదయం సూర్యకాంతి స్థానంలో దట్టమైన, నల్లని పొగమంచు! క్రితం రాత్రి కొంత మంది ఆనందోత్సాహాల అనివార్య పర్యవసానమది, ఎంతో మంది ఇతరులకు భరింపరాని యాతన, సందేహం లేదు. భారతదేశ రాజధాని, ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరాలలో ఒకటిగా ఉన్నది! ఇందుకు జవాబుదారీ ఎవరు? అక్టోబర్ నుంచి జనవరి మధ్యనాళ్ల దాకా న్యూఢిల్లీలో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయి దాటడం కద్దు. అందునా దీపావళి పండుగ రోజుల్లో గాలి నాణ్యత మరింత అధ్వానమైపోతోంది. శ్వాసకోశ వ్యాధులు మరింత తీవ్రమవుతాయి. ఆ రోగాలు లేనివారు సైతం విషపూరిత గాలిని పీల్చి అనారోగ్యం కోరల్లో చిక్కుకోవడం పరిపాటి. దీపావళి పండుగ సందర్భంలో టపాసులపై నిషేధాన్ని ఎత్తివేయాలని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఎందుకు నిర్ణయం తీసుకున్నది? 'విరుద్ధ ఆసక్తుల' మధ్య సమతుల్యతకు గౌరవనీయ న్యాయమూర్తులు చిత్తశుద్ధితో ప్రయత్నించారా? లేక బాణసంచాపై ఆంక్షలు 'హిందూ మనోభావాల'ను వ్యతిరేకించడమేనని వాదిస్తున్న వారిని అనునయించేందుకే సర్వోన్నత న్యాయస్థానం ఆ నిర్ణయం తీసుకున్నదా? తనపై గర్హనీయమైన బూటుదాడికి కారణమైన (విష్ణువు ప్రతిమపై) స్వీయ వ్యాఖ్యలకు సీజేఐ ఇప్పటికే హిందుత్వవాదుల నుంచి తీవ్ర విమర్శల నెదుర్కొంటున్నారు. తన శత్రువులతో శాంతి పడేందుకే ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారా? 'గ్రీన్ క్రాకర్స్' (ఈ పదం ఒక విరోధాభాసాలంకారం)ను ఆమోదించడం సమర్థనీయమేనా? దీపావళి వేడుకలు, పర్యావరణ పరిరక్షణకు అదొక మధ్యేదారి అని భావించారా? న్యాయమూర్తుల ఉద్దేశం ఏమైనప్పటికీ మరింత బాణసంచాకు అనుమతినివ్వడం టపాసులను మరింత నిర్భయంగా కాల్చేందుకే పౌరులను పురిగొల్పింది. టపాకాయల తయారీదారులకు అనుకూలంగా వ్యవహరిస్తున్న ఢిల్లీ ప్రభుత్వం తాము నిర్దేశించిన నిబంధనలను అమలు పరచగలదని సర్వోన్నత న్యాయమూర్తులు ఆశించారా? ఢిల్లీ ప్రభుత్వం తన పక్షపాత వైఖరిని నిస్సిగ్గుగా బయటపెట్టుకున్నది. 27 ఏళ్ల 'వనవాసం' అనంతరం బీజేపీ ఈ ఏడాది ఫిబ్రవరిలో ఢిల్లీ కేంద్ర పాలిత ప్రాంతంలో అధికారంలోకి వచ్చింది. టపాకాయల ఆనందోత్సాహాలను ఢిల్లీ వాసులకు మళ్లీ ఇస్తామనేది బీజేపీ ఇచ్చిన హామీలలో ఒకటి. మురుగునీటి పారుదల సదుపాయాలను మెరుగుపరచడం, రోడ్లపై కొండలుగా పేరుకు పోతున్న చెత్తా చెదారాన్ని తొలగించడం మొదలైన తక్షణ కర్తవ్యాలను నిర్వహించడానికి బదులు 'దీపావళి' టపాసుల వేడుక సంప్రదాయాన్ని పునరుద్ధరించేందుకు అధికారంలో ఉన్నవారు దృఢంగా నిర్ణయించుకున్నారు. దీపావళి పండుగ రోజుల్లో టపాసులు పేల్చడం 'ఒక సాంస్కృతిక వేడుక' అని ముఖ్యమంత్రి రేఖా గుప్తా అభివర్ణించారు. మంచిదే. అయితే ప్రజల ఆరోగ్యానికి వాటిల్లే హాని విషయమేమిటి? బాణసంచాను నిషేధించడం ద్వారా ఆప్ ప్రభుత్వం హిందువులకు వ్యతిరేకంగా వ్యవహరించిందని బీజేపీ పదే పదే ఆరోపించింది. ఇదొక ప్రమాదకరమైన వాదన. అత్యంత ప్రధానమైన ప్రజారోగ్యం అంశాన్ని మతంతో ముడిపెట్టేందుకు ఉద్దేశించిన వాదన అది. మొరటు మెజారిటేరియన్ రాజకీయాలకు అదొక తార్కాణం. ఇటువంటి అహేతుక జనాకర్షక కథనాల కారణంగా ప్రతిపక్షాలు ఆత్మరక్షణలో పడిపోయాయి. నిర్మల పర్యావరణం కంటే మతపరమైన బుజ్జగింపే ఎక్కువ ఓట్లు తీసుకువస్తుంది మరి. బాణాసంచా కాల్చడమనేది దీపావళి వేడుకల్లో అంతర్భాగమని చెప్పేందుకు చారిత్రక సాక్ష్యాధారాలు లేవు. మన పెద్దలు, పూర్వీకులు దీపావళిని వెలుగుల పండుగగా చూశారేగానీ చెవులు చిల్లులు పడే శబ్దహేలగా ఎవరూ పరిగణించలేదు. దీపకాంతుల దృశ్యం భవిష్యత్తుకు భరోసానిచ్చే ఆశాజ్యోతిగా భావించడం పరిపాటి. బాణసంచా తయారీ ఇటీవలి కాలంలోనే వందల కోట్ల వ్యాపారమై పోయింది. వినియోగదారు మతతత్వం ఆ వ్యాపారానికి తోడయింది. దీంతో మతపరమైన ప్రతి సందర్భమూ ఒక మహావేడుకగా పరిణమించింది. వ్యాపారానికి అతీతమైనది ఏదీ లేకుండా పోయింది. సరే, ఓటు బ్యాంకు రాజకీయాలు మతపరమైన భావోద్వేగాలను సంతృప్తి పరచడానికి ప్రాధాన్యమివ్వసాగాయి. బక్రీద్ పండుగనాడు మేకలను వధించేందుకు ముస్లింలకు అనుమతినిస్తున్నప్పుడు, దీపావళి రోజుల్లో హిందువులకు తమ ఇష్టానుసారం బాణసంచాను కాల్చేందుకు అనుమతి ఎందుకు ఇవ్వకూడదు? ఇదొక అతార్కిక వాదన. తార్కికతపై భావోద్వేగాలు గెలిచినప్పుడు ఇటువంటి అర్థం పర్థం లేని వాదనలు వస్తాయి. ఇది, మనకు మనవే హాని చేసుకోవడమే. సర్వోన్నతన్యాయస్థానం ఆదేశాలను అమలుపరిచేందుకు ప్రభుత్వం నిజంగా నిబద్ధమైతే ఆ విషయాన్ని పోలీసులకు స్పష్టంగా తెలియజేసి ఉండవల్సింది. కోర్టు ఉత్తర్వును కచ్చితంగా అమలుపరచాలని, నిబంధనలను ఉల్లంఘించిన వారిని లాంఛనప్రాయమైన జరిమానాలతో వదిలివేయకూడదని పోలీసులకు గట్టిగా చెప్పి ఉండవల్సింది. ఈ విషయమై పై స్థాయిలో రాజకీయ సంకల్పం కొరవడింది. అయినా నానా బాధ్యతల బరువుతో కుంగిపోతున్న కానిస్టేబుల్స్ ప్రతి మొహల్లాలోనూ తిరుగుతూ బాణసంచా పేలుళ్లను నిబంధనల మేరకు అదుపుచేయడం ఎలా సాధ్యం? అది ఆచరణ సాధ్యం కాని విషయం. 'హరిత టపాసు' ఏదో, నిషిద్ధ టపాసు ఏదో చెప్పగల అవగాహన బీట్ కానిస్టేబుల్‌కు ఉండాలని న్యాయమూర్తులు, నాయకులు భావిస్తున్నారా? చట్టోల్లంఘనకు పాల్పడిన వారిపై పోలీసులు చర్య తీసుకోవాలని వారు ఆశిస్తున్నారా? సామాన్య ప్రజలు స్వచ్ఛందంగా నిబంధనలను పాటించని పక్షంలో బాణసంచాపై నిషేధంకాని, నియంత్రణకాని పనిచేయవనే సత్యాన్ని ఎలా విస్మరిస్తున్నారు?

# టెట్ నోటిఫికేషన్ విడుదల

## ప్రైవేటు స్కూల్ టీచర్లకూ టెట్ తప్పనిసరి
## బీఈడీ అభ్యర్థులకే అర్హత మినహాయింపు



అమరావతి, అక్టోబరు26 (సందేశం టైమ్స్): ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) నోటిఫికేషన్‌ను పాఠశాల విద్యాశాఖ శుక్రవారం విడుదల చేసింది. గురువారం మార్గదర్శకాలు, షెడ్యూలు జారీ చేసిన విషయం తెలిసిందే. ప్రభుత్వ, ఎయిడెడ్ మేనేజ్‌మెంట్ల పాఠశాలలతో పాటు ప్రైవేటు పాఠశాలల్లో టీచర్ ఉద్యోగం చేయాలనుకునేవారు కూడా టెట్ ఉత్తీర్ణత సాధించాలని స్పష్టంచేసింది. అర్హత ఉన్న అభ్యర్థులు 1ఎ, 1బి, 2ఎ, 2బి నాలుగు పేపర్లకు దరఖాస్తు చేసుకోవచ్చని, ఒక్కో పేపరుకు రూ.వెయ్యి ఫీజు చెల్లించాలని పేర్కొంది. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ఇన్ సర్వీస్ టీచర్లకూ టెట్ రాసే అవకాశం కల్పించింది. దీంతో 2011కు ముందు టెట్ లేకుండా టీచర్ ఉద్యోగం పొందినవారు ఇప్పుడు తప్పనిసరిగా టెట్ ఉత్తీర్ణత సాధించాల్సిన అవసరం ఏర్పడింది. కాగా వారికి విద్యార్హతల్లో కనీస మార్కుల నిబంధనలను మినహాయించింది. అలాగే 2011 జూలై 29కు ముందు బీఈడీ చేసిన, అడ్మిషన్ పొందిన వారికి కూడా విద్యార్హత మార్కుల నుంచి మినహాయింపు ఇచ్చారు. కానీ డీఈడీ చేసిన వారు మాత్రం ఇంటర్మీడియట్‌లో కనీస అర్హత మార్కులు సాధించి ఉండాలి. టెట్ పరీక్షలకు ఫస్ట్ కమ్ ఫస్ట్ విధానంలో కేంద్రాలు కేటాయిస్తారు.

# వామ్మో మరో ప్రమాదం.. విద్యార్థుల స్కూల్ బస్సుకు



ప్రకాశం, అక్టోబరు26 (సందేశం టైమ్స్):రాష్ట్రాన్ని బస్సు ప్రమాదాలు వెంటాడుతున్నాయి. వరుస బస్సు ప్రమాదాలు ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. నిన్న జరిగిన కర్నూలు బస్సు ప్రమాదంలో 19 మంది సజీవదహనం అయిన విషయం తెలిసిందే. ఈరోజు కూడా రాష్ట్రంలో మరో రెండు బస్సు ప్రమాదాలు చోటు చేసుకోవడం ఆందోళన కలిగిస్తోంది. అందులో ఒక ప్రైవేటు బస్సుకు కాగా.. మరొకటి స్కూల్ బస్సుకు. అయితే రెండు ప్రమాదాల్లో ప్రయాణికులు, విద్యార్థులు సురక్షితంగా బయటపడటంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. నెల్లూరు జిల్లాలో ఓ ప్రైవేటు ట్రావెల్స్ బస్సు.. లారీని అధిగమించబోయి ఐరన్ భారీ గేట్లను ఢీకొట్టింది. ఈ ఘటనలో బస్సు ముందు భాగం ధ్వంసం అవగా.. బస్సులో డ్రైవర్లు, 34 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. ఇక ప్రకాశం జిల్లాలో ఓ స్కూల్ బస్సుకు పెను ప్రమాదం తప్పింది. కొండపిలో బస్సులో స్కూల్‌కు బయలుదేరిన విద్యార్థులు తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. ఈరోజు ఉదయం శాంతినికేతన్ స్కూల్‌కు చెందిన బస్సు.. విద్యార్థులను ఎక్కించుకుని స్కూల్‌కు బయలుదేరింది. అయితే బస్సు కొండపి సమీపంలోకి రాగానే అదుపుతప్పి అట్లేరు వాగు వద్ద చప్టాపై నుంచి పక్కకు ఒరిగింది. అయితే వాగులో నీటి ప్రవాహం లేకపోవడంతో పెను ప్రమాదం తప్పినట్లైంది. బస్సు ఒరిగిన వెంటనే స్థానికులు హుటాహుటిన అక్కడకు చేరుకుని బస్సులో ఉన్న 40 మంది విద్యార్థులను క్షేమంగా కిందకి దించారు. విషయం తెలిసిన తల్లిదండ్రులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు.

# రైస్ పుల్లింగ్ పేరుతో వైద్యురాలికి టోకరా





## రూ. 1.5 కోట్లు కొల్లగొట్టిన కేటుగాళ్లు
## ముగ్గురి అరెస్ట్.. రిమాండుకు తరలింపు
## మిగిలిన నిందితుల కోసం గాలింపు

ఆరిలోవ (విశాఖపట్నం)అక్టోబరు26 (సందేశం టైమ్స్): రైస్ పుల్లింగ్ పేరుతో వైద్యురాలికి టోకరా వేసి రూ. 1.5 కోట్లు కొల్లగొట్టిన ముగ్గురు కేటుగాళ్లను విశాఖ పోలీసులు అరెస్టు చేసి, రిమాండుకు తరలించారు. ఈ వివరాలను ద్వారకా ఏసీపీ నరసింహమూర్తి ఆరిలోవ పోలీస్ స్టేషన్‌లో విలేకరులకు వివరించారు. హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ ప్రియాంకకు సత్యసాయి జిల్లా పుట్టపర్తికి చెందిన ఒక మహిళ పరిచయమైంది. విశాఖలో తనకు తెలిసిన వారి వద్ద అద్భుతమైన చెంబు ఉందని, దాని విలువ విదేశాల్లో రూ.కోట్లలో ఉంటుందని, అత్యవసరంగా దానిని విక్రయిస్తున్నారని తెలిపింది. వైద్యురాలు విశాఖ వచ్చి జేపీ మోర్గాన్ సంస్థకు చెందిన సైంటిస్టు పేరుతో చలామణి అవుతున్న వ్యక్తి వద్ద చెంబును మెటల్ డిటెక్టర్‌తో పరీక్షించారు. అది బియ్యాన్ని ఆకర్షించడంతో ప్రియాంకకు నమ్మకం కుదిరింది. దీంతో ఆమె కేటుగాళ్ల బృందానికి దఫదఫాలుగా సుమారు రూ. 1.5 కోట్లను చెల్లించారు. చెంబు తీసుకుని హైదరాబాద్ చేరుకున్న ఆమె దానికి ఎలాంటి మహిమలూ లేవని తెలుసుకుని, మోసపోయానని గ్రహించారు. ఈ నేపథ్యంలో కేటుగాళ్ల బృందం ఆరిలోవ ప్రాంతంలో మకాం వేసినట్టు తెలుసుకుని, ఈ నెల 19న ఆరిలోవ పోలీసులకు ఫిర్యాదు చేశారు. నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాలతో కేసును ఛేదించేందుకు ఆరిలోవ సీఐ మల్లేశ్వరరావు బృందం రంగంలోకి దిగింది. పెందుర్తికి చెందిన వి.నివాస్, అరకులోయకు చెందిన కొర్రా బంగార్రాజును ఆరిలోవ డంపింగ్ యార్డు వద్ద, విజయవాడకు చెందిన కర్నాటి ప్రసాద్‌ను విమ్స్ ప్రధాన గేటు వద్ద అరెస్ట్ చేశారు. ఈ ముఠాలోని ప్రధాన నిందితుడు హరికృష్ణ కోసం గాలిస్తున్నామన్నారు నిందితుల నుంచి రూ. 2.4 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నామని, వారి బ్యాంకు ఖాతాలను సీజ్ చేశామన్నారు.

# బీటీపీ పనులు సకాలంలో పూర్తి చేస్తాం

## చెరువులన్నింటినీ
## కృష్ణాజలాలతో నింపుతాం
## ఎమ్మెల్యేలు కాలవ, అమిలినేని



కళ్యాణదుర్గం/రాయదుర్గం,అక్టోబరు26 (సందేశం టైమ్స్):బీటీపీ కాలువ పనులను సకాలంలో పూర్తి చేసి, రాయదుర్గం, కళ్యాణదుర్గం నియోజకవర్గాల్లోని ప్రతి చెరువును కృష్ణా జలాలతో నింపుతామని ఎమ్మెల్యేలు కాలవ శ్రీనివాసులు, అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. బ్రహ్మసముద్రం మండలంలోని బీటీపీ ప్రాజెక్టు వద్ద గంగపూజ, జలహారతి చేపట్టారు. వారం రోజులుగా బీటీపీ ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు వరద నీరు ప్రాజెక్టుకు వచ్చి చేరుతోంది. దీంతో టీడీపీ నాయకులు, రైతులతో కలిసి ఎమ్మెల్యేలు కాలవ, అమిలినేని గంగపూజ, జలహారతి చేపట్టారు. అనంతరం బీటీపీ గెస్ట్ హౌస్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అక్కడే మొక్కలు నాటారు. అనంతరం ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం బీటీపీ కాలువ పనులను పూర్తి చేయకుండా, రైతుల ను నట్టేట ముంచిందని విమర్శించారు. ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు చొరవ తీసుకుని బీటీపీ కాలువ స్థితిగతులపై సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారన్నారు. సీఎం సానుకూలంగా స్పందించడంతో బీటీపీ కాలువ పనులను ప్రారంభించామన్నారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా పనులను వేగంగా పూర్తి చేస్తామన్నారు. ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ కర్ణాటక ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలకు వాణి విలాస్ సాగర్ నిండటంతో ఆ ప్రాజెక్టు నుంచి 3వేల క్యూసెక్కులు దిగువకు విడుదల చేస్తున్నారన్నారు. మన ప్రాంతానికి 600 క్యూసెక్కుల ఇనఫ్లో ఉందన్నారు. ఇది మరో ఆరు రోజులు ఇలాగే సాగితే 2 టీఎంసీల నీళ్లతో బీటీపీ డ్యామ్ పూర్తిస్థాయిలో నిండుతుందన్నారు. రైతులు ఐకమత్యంగా నీటిని వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బ్రహ్మసముద్రం మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఆయాశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తుర్లపాటి రాజేశ్వరికి
# కేంద్ర సాహిత్య అకాడమి పురస్కారం

న్యూఢిల్లీ, అక్టోబరు26 (సందేశం టైమ్స్): ప్రముఖ రచయిత్రి తుర్లపాటి రాజేశ్వరి కేంద్ర సాహిత్య అకాడమి అనువాద పురస్కారం అందుకున్నారు. కోల్‌కతాలోని జాతీయ లైబ్రరీలోని శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఆడిటోరియంలో అకాడమి అధ్యక్షుడు మాధవ్ కౌశిక్.. రాజేశ్వరిని రూ.50 వేల నగదు, తామ్రపత్రంతో సత్కరించారు. సుప్రసిద్ధ ఒడియా రచయిత గోపీనాథ మహంతి రచించిన దాడిబుధ అనే నవలను ఈతచెట్టు దేవుడు అన్న పేరుతో రాజేశ్వరి అనువదించారు. ఒడిశాలోని కోరాపుట్ జిల్లాలోని లుల్లా గ్రామంలో జరిగిన కథతో రూపొందిన ఈ నవల, అడవిలో అడవి జంతువుల ముప్పు మధ్య నివసిస్తున్న గిరిజన వర్గాల జీవితాలను, నమ్మకాలను చిత్రీకరిస్తుంది. 1947 ఆగస్టు 10న కృష్ణా జిల్లా గుడ్లవల్లేరులో జన్మించిన రాజేశ్వరి దాదాపు 5 దశాబ్దాలుగా బరంపురంలో స్థిరపడి పలు ఒడియా రచనల్ని తెలుగులో అనువదించారు. కవిత్వం, అనువాదాలు, వ్యాసాలు, పరిశోధనా రచనలు



చేశారు. ఈతచెట్టు దేవుడుకు తెలుగులో అనువాద బహుమతిని ప్రదానం చేయడం సాహిత్య అకాడమికే గర్వకారణమని అకాడమి కార్యదర్శి కృత్తివెంటి శ్రీనివాసరావు తెలిపారు.

# ముమ్మరంగా ప్రైవేటు ట్రావెల్స్
# బస్సుల్లో తనిఖీలు..




హైదరాబాద్ : అక్టోబరు26 (సందేశం టైమ్స్):కర్నూలులో కావేరీ ట్రావెల్స్ బస్సు ప్రమాదం నేపథ్యంలో రవాణా శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. నగరంతోపాటు శివార్లలో విస్తృతంగా ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు, వాహనాలను తనిఖీలు చేస్తున్నారు. డ్రంకెన్ డ్రైవ్, ఇన్సురెన్స్, ఫిట్‌నెస్, పర్మిట్ పత్రాలు, బస్సు లోపల భద్రతను పరిశీలిస్తున్నారు. పర్మిట్ లేకుండా వెళ్తున్న బస్సులపై, నిబంధనలు పాటించని పలు బస్సులపై కేసులు నమోదు చేశారు. అనుమతి లేకుండా నడుపుతున్న ట్రావెల్స్ బస్సులను సీజ్ చేశారు. రాజేంద్రనగర్, ఎల్బీనగర్ చింతలకుంటలో ఆంధ్రప్రదేశ్ నుంచి వస్తున్న బస్సులను తనిఖీ చేస్తున్నారు. బస్సుల్లో ఫైర్ సేఫ్టీ, మెడికల్ కిట్లను పరిశీలిస్తున్నారు. రాజేంద్రనగర్‌లో నిబంధనలు పాటించని ఐదు ట్రావెల్స్ బస్సులపై కేసులు నమోదుచేశారు. చింతలకుంట వద్ద నిబంధనలు ఉల్లంఘించిన ఓ ట్రావెల్స్ బస్సును సీజ్ చేశారు. మరో నాలుగు బస్సులపై కేసులు నమోదుచేశారు.

# సమ్మె విరమించిన పీహెచ్‌సీ వైద్యులు



## మంత్రి సత్యకుమార్‌తో చర్చలు సఫలం
## రోగులకు కలిగిన ఇబ్బందికి చింతిస్తున్నాం: డాక్టర్లు

అమరావతి,అక్టోబరు26 (సందేశం టైమ్స్):వృత్తి సంబంధ డిమాండ్ల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్దిష్టమైన హామీ ఇవ్వడంతో నిరవధిక సమ్మెను విరమిస్తున్నట్లు వైద్య సంఘాల నేతలు తెలిపారు. పీజీ మెడికల్ ఇన్ సర్వీస్ కోటా కొనసాగింపు, ఉద్యోగ సర్వీసు వ్యవహారాలపై సానుకూల ఉత్తర్వు లు కోరుతూ గతనెల 28వ తేదీ నుంచి పీహెచ్‌సీ (ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు) వైద్యులు ఆందోళన బాట పట్టారు. ఈనెల 3 నుంచి నిరవధిక సమ్మెను చేపట్టారు. ఈ నేపథ్యంలో వైద్యులతో మంత్రి సత్యకుమార్ చర్చలు జరిపారు. పీహెచ్‌సీ వైద్యుల సంఘం డిమాండ్ మేరకు 2025-26 విద్యా సంవత్సరంలో పీజీ మెడికల్ ఇన్ సర్వీస్ కోటాను 20శాతం చేసేందుకు మంత్రి అంగీకరించారు. 2026-27లో 15 శాతం కోటాను కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. గతంలో అమలులో ఉండి, ప్రస్తుతం నిలిచిపోయిన డీఎన్బీ కోర్సుల్లో ప్రవేశాల కల్పనపైనా మంత్రి సానుకూలంగా స్పందించారు. ట్రైబల్ అలవెన్స్, టైమ్ బౌండ్ పదోన్నతులు, నోషనల్ ఇంక్రిమెంట్లు, అర్బన్ సర్వీస్ ఎలిజిబిలిటీ ఐదేళ్లకు కుదింపు వంటి సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

# అక్రమ సర్వే చేస్తే
# ప్రతిఘటన తప్పదు

బూర్జ (శ్రీకాకుళం జిల్లా) :అక్టోబరు26 (సందేశం టైమ్స్): థర్మల్ పవర్ ప్లాంట్ ప్రతిపాదిత గ్రామాల్లో రైతుల అనుమతి లేకుండా అక్రమంగా సర్వే చేస్తే ప్రజా ప్రతిఘటన తప్పదని వామపక్ష, ఆదివాసీ సంఘ రాష్ట్ర, జిల్లా నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అక్రమ సర్వేను నిరసిస్తూ మండలంలోని అద్దారిపేటలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అక్రమ సర్వేను నిరసిస్తూ ఈనెల 27న సరుబుజ్జిలి మండల కార్యాలయం వద్ద మహా ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. థర్మల్ ప్లాంట్ పేరుతో ప్రజల భూములను బలవంతంగా గుంజుకొని కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టడానికి ఎందుకు చూస్తున్నారని కేంద్ర, రాష్ట్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, అచ్చెన్నాయుడిని



ప్రశ్నించారు. జిల్లాలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి చివర భూముల వరకు రెండు పంటలకు నీరిస్తే జిల్లా సస్యశ్యామలమవుతుందని, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెరిగి జిల్లా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శులు డి.గోవిందరావు, చాపర వెంకటరమణ, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా ఉపాధ్యక్షులు వంకల మాధవరావు, ఆదివాసి వికాస పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాబ యోగి తదితరులు పాల్గొన్నారు.

# రెస్టారెంట్లలో నిల్వ పదార్థాలు

## అధికారుల తనిఖీల్లో బహిర్గతం
## జరిమానాలు, శాంపిళ్ల సేకరణ

విశాఖపట్నం, అక్టోబరు26 (సందేశం టైమ్స్):నగరంలో ఆహార భద్రతాధికారులు తనిఖీలు నిర్వహించి, భారీగా జరిమానాలు వేస్తున్నా రెస్టారెంట్లు, హోటళ్ల నిర్వాహకుల్లో మార్పు రావడం లేదు. రోజుల తరబడి ఫ్రిజ్‌లలో నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను వేడి చేసి వడ్డిస్తున్నారు. అవి తిన్నవారు ఆస్పత్రుల పాలవుతున్నారు. శుక్రవారం ఆహార భద్రతాధికారులు, జీవీఎంసీ పారిశుద్ధ్య అధికారులు కలిసి నగరంలో పలు రెస్టారెంట్లలో తనిఖీలు నిర్వహించి, జరిమానాలు విధించారు. రామ్‌నగర్‌లోని ట్రిన్ థీమ్ రెస్టారెంట్‌ను తనిఖీ చేసినపుడు వంటగది పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయి. అందుకుగాను రూ.10 వేలు జరిమానా వేశారు. అలాగే అక్కడి ఫ్రీజర్లలో 26 కిలోల పాడైన ఆహార పదార్థాలను గుర్తించారు. పంచనామా చేసి వాటిని సీజ్ చేశారు. నాలుగు ప్యాకెట్లలో పాడైన పాలను గుర్తించి, వాటిని పారబోశారు. రెస్టారెంట్ భాగస్వామి ధనలక్ష్మిపై కేసు నమోదు చేసి నోటీసు ఇచ్చారు.అదేవిధంగా



ఎన్ఏడీ జంక్షన్‌లోని దీపక్ పంజాబీ దాబాలో 46 కిలోల ఆహార పదార్థాలు పాడైపోయినవి నిల్వ చేసినట్టు గుర్తించి కేసు నమోదు చేశారు. రూ.10,605 జరిమానా వేశారు. ఎన్ఏడీ జంక్షన్‌లోని ప్యారడైజ్ రెస్టారెంట్‌లో తనిఖీలు నిర్వహించగా నిల్వ చేసిన ఆహార పదార్థాలు ఏమీ దొరకలేదు. వంట గది పరిసరాలు కూడా పరిశుభ్రంగానే ఉండడంతో ఎటువంటి కేసులు నమోదు చేయలేదని అధికారులు తెలిపారు.

# తాడేపల్లి ప్యాలెస్‌లోనే
# కల్తీ మద్యం ఫార్ములా



రాజాం, అక్టోబరు26 (సందేశం టైమ్స్): తాడేపల్లి ప్యాలెస్‌లోనే కల్తీ మద్యం ఫార్ములా నడుస్తుందని ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ ఆరోపించారు. రాజాంలోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీయాలనే ఉద్దేశంతోనే కుట్ర పూరితంగా కల్తీ మద్యం ఫార్ములాను తాడేపల్లి ప్యాలెస్‌లో తయారు చేశారన్నారు. గత ఐదేళ్ళ సరఫరా చేసిన జే బ్రాండ్లలో విషపూరిత పదార్థాలు ఉన్నట్లు చెన్నై, బెంగుళూరు, అమెరికా ల్యాబ్‌లు స్పష్టం చేశాయన్నారు. జగన్మోహన్‌రెడ్డి పాలనలో జంగారెడ్డిగూ డెంలోనే కల్తీ సారా తాగి 27 మంది ప్రాణాలు పోతే కనీసం పోస్టుమార్టమైనా చేయలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గురవాన నారాయణరావు, వంగా వెంకటరావు వల్లూరు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# పంప్డ్ స్టోరేజీతో సాగునీటికి ఎసరు..!

## దుగ్గేరుకు తోటపల్లి, వెంగళరాయ సాగర్ నీరు తరలింపునకు సన్నాహాలు
## చివరి ఆయుకట్టుపై తీవ్ర ప్రభావం

విజయనగరం ప్రతినిధి అక్టోబరు26 (సందేశం టైమ్స్): హైడ్రో పవర్ ప్రాజెక్టు కోసం దుగ్గేరు వద్ద ప్రభుత్వం ఏర్పాటు చేస్తామంటున్న పంప్డ్ స్టోరేజీ వల్ల సాగునీటి ఇబ్బందులు తలెత్తనున్నాయి. ఇప్పటికే చివరి ఆయుకట్టుకు సాగునీరు అందడం లేదు. వ్యవసాయ, ఉద్యాన పంటలకు మరింతగా సాగునీటి ఎద్దడి ఎదురవ్వనుంది. హైడ్రో పవర్ ప్రాజెక్టు ఏర్పాటు కోసం అవసరమైన నీటిని తోటపల్లి, వెంగళరాయసాగర్ ద్వారా పార్వతీపురం మన్యం జిల్లా మక్కువ మండలం దుగ్గేరుకు మళ్లించి, అక్కడ స్టోరేజీ ఏర్పాటు చేసేందుకు ఇటీవల రాష్ట్ర మంత్రి వర్గం తీర్మానం చేసిన సంగతి తెలిసిందే.64 వేల ఎకరాల పాత ఆయుకట్టును స్థిరీకరిస్తూనే కుడికాలువ ద్వారా అదనంగా 1,46,221 ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో తోటపల్లి ప్రాజెక్టును 20ఏళ్ల క్రితం నిర్మించారు. ఇందులో ఈ ఏడాది 80 వేల ఎకరాలకు మించి సాగునీరు అందలేదు. కుడి ప్రధాన కాలువల మెయింటెనెన్స్ గాలికి వదిలేయడం, పిల్లకాలువలు పూర్తిచేయకపోవడం ఇందుకు కారణం. మరోవైపు వెంగళరాయసాగర్ నీరు చివరి ఆయుకట్టు వరకు వెళ్లడం లేదు. దీంతో, ఇప్పటికే దశాబ్దాలు తరబడి సాగునీటి కోసం ఎదురు చూస్తున్న రైతులు తీవ్ర నిరాశతో ఉన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఆటంకాలను అధిగమించి, లక్ష్యానికి అనుగుణంగా సాగునీరు అందించాల్సిన ప్రభుత్వం జల విద్యుత్ కోసం ఈ రెండు జలాశయాల నుంచి 24 ఎంజీఎంల నీటిని మళ్లించేందుకు నిర్ణయం చేసింది. 24 ఎంజీఎం అంటే దాదాపు టీఎంసీతో సమానం. తోటపల్లి ప్రాజెక్టు నివేదిక ప్రకారం60% ఒకటి టీఎంసీ నీరు దాదాపు పదివేల ఎకరాలకు సరిపోతోంది. దీన్నిబట్టి పంప్డ్ స్టోరేజీ కోసం నీటిని మళ్లిస్తే అందుతున్న సాగునీటిలో మరో పదివేల ఎకరాలకు నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉంది. ఇప్పటికే శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల



నియోజకవర్గంలో 40 వేల ఎకరాలు, విజయనగరం జిల్లా నెల్లిమర్ల నియోజకవర్గం పరిధిలోని 14 వేల ఎకరాలు, చీపురుపల్లి నియోజకవర్గంలో 25 వేల ఎకరాలు, గజపతినగరం నియోజకవర్గం పరిధిలోని 15 వేల ఎకరాలకు సాగునీరు అందడం లేదు. తాజాగా ప్రభుత్వం నిర్ణయం అమల్లోకి వస్తే అటు పార్వతీపురం, ఇటు బొబ్బిలి నియోజకవర్గాల్లోనూ సాగునీటి ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉంటుంది. 10 వేల ఎకరాల పరిధిలో సుమారు ఐదువేల రైతు కుటుంబాలు, మరో ఐదువేల వ్యవసాయ కార్మిక కుంటుంబాలపైన ప్రభావం పడనుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టును సిపిఎం వ్యతిరేకిస్తోంది. రైతుల నుంచి ఆందోళన వ్యక్తమౌతోంది.

# ఆధార్ అప్‌డేట్ వేగవంతం చేయాలి

## ఆధార్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఆర్‌డీఏ అధికారి శివారెడ్డి

చాగలమర్రి, అక్టోబరు26 (సందేశం టైమ్స్):పాఠశాలలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ఆధార్ అప్‌డేట్‌ను వేగవంతం చేయాలని డీఆర్‌డీఏ అధికారి శివారెడ్డి అన్నారు. చాగ లమర్రి బాలికోన్నత పాఠశాల, ముత్యాలపాడు ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ 5 సంవత్సరాల నుంచి 15 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలందరికీ ఆధార్ మానిటరీ, బయోమెట్రిక్ నమోదు చేయడానికి



కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. అనంతరం పెద్దవంగలి గ్రామంలో తడి, పొడిచెత్త నిర్వహణ కార్యక్రమాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో తాహిర్‌హుసేన, ఈవో తారకేశ్వరి, ఏంఈవో అనూరాధ, హెచ్ఎం శివలక్ష్మీ, కో-ఆర్డినేటర్ రాజ్‌కుమార్, షేక్షావలి పాల్గొన్నారు.

# రైలులో గంజాయి రవాణా




సామర్లకోట, అక్టోబరు26 (సందేశం టైమ్స్):: కా కినాడ జిల్లా సామర్లకోట మీదుగా యశ్వంత్ పూర్ వెళ్తున్న ఎక్స్‌ప్రెస్ రైలులో పెద్దఎత్తున గంజాయి రవాణా చేస్తున్నారన్న రాత్రి 10 గంటలకు వచ్చిన సమాచారంతో సామర్ల కోట రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ పోలీసులు, జీఆర్‌పీ పోలీసులు సంయుక్తంగా రైలులో తనిఖీలు ని ర్వహించారు. ఎస్-1 బోగీ నుంచి ఎస్-6 బోగీ ల వరకూ సీట్ల కింద తనిఖీలు నిర్వహించగా 140 కిలోల పరిమాణంలో 15 బాక్స్‌లుగా ప్యాక్ చేసి గంజాయి రవాణా చేస్తున్నట్టు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఆయా సీట్ల వద్ద ఉన్న ప్రయాణికులను ఆరా తీయగా తమకేమీ సంబంధం లేనట్టు చెప్పారని పోలీసులు తెలిపారు. స్వాధీనం చేసుకున్న గంజాయిని రైలు నుంచి కిందికి దింపి రైల్వే పోలీస్టేషన్‌కు తరలించామన్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ.7 లక్షల మేర ఉంటుందని పోలీసులు తెలిపారు. ఇంత పెద్ద మొత్తంలో గంజాయి రవాణా చేస్తున్న వారెవ్వరూ పట్టుబడకపోవడం గమనార్హం. స్వాధీనం చేసుకున్న గంజాయిని శనివారం సామర్లకోట మండల మెజిస్ట్రేట్ ఎదుట ఉంచుతామని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఆర్‌పీఎఫ్ పోలీసులు తెలిపారు.

# రైతు సేవా కేంద్రాల్లో క్లస్టర్ విధానాన్ని రద్దు చేయాలి

అమరావతి:అక్టోబరు26 (సందేశం టైమ్స్): రాష్ట్రంలో పశుసంవర్ధక శాఖలో ఖాళీగా ఉన్న అనిమల్ హస్బెండరి అసిస్టెంట్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయాలని, రైతు సేవా కేంద్రాల్లో క్లస్టర్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి చేసింది.

డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పోస్టులను భర్తీ చేయాలని పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ టీ. దామోదర్ నాయుడుకి డివైఎఫ్ఐ బృందం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి. రామన్న మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగం రోజు రోజుకు పెరుగుతోందని, మరోవైపు ప్రభుత్వ శాఖల్లో ఖాళీలు లక్షల్లో ఉన్నాయని వాటిని భర్తీ చేసి నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దేశంలోనే మన రాష్ట్రం పశు సంపదలో ముందంజలో ఉందని,రాష్ట్ర ప్రభుత్వం, పశుసంవర్ధక శాఖ చేస్తున్న కృషి ద్వారా మెరుగైన ఫలితాలు సాధించిందాని,ఈ కృషిని మరింత ముందుకు తీసుకోపోవాలంటే పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ కోరారు. రాష్ట్రంలో డైరీ సైన్స్ మరియు వెటర్నరీ డిప్లొమా కోర్సులను పూర్తి చేసిన నిరుద్యోగులు యాభై వేల మంది ఉన్నారు. ఇటు నిరుద్యోగులకు అటు రైతులకు న్యాయం చేసి పశు సంపదను అభివృద్ధి చేయాలని కోరారు. కూటమి



ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నమ్మి నోటిఫికేషన్ వస్తుందని వేల రూపాయలు కోచింగ్ కోసం డబ్బులు ఖర్చు చేశారని. ఇప్పటికే నిరుద్యోగులు ఆర్థికంగా చితికిపోయి ఉన్నారని తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో నిరుద్యోగం విలయతాండవం చేస్తోంది. ఈ నేపథ్యంలో %టూనాటూ% నోటిఫికేషన్ విడుదల చేసి నిరుద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు శివ, బసవ, అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

# హాస్టళ్లు, కాలేజీల్లో సీసీ కెమెరాలు పెట్టాలి

సత్తెనపల్లి అక్టోబరు26 (సందేశం టైమ్స్): హాస్టల్, కళాశాలల విద్యార్థినులకు రక్షణ కల్పించాలని, హాస్టల్స్‌లో, కళాశాలలోనూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) పల్నాడు జిల్లా కార్యదర్శి జి.రజిని, ఉపాధ్యక్షులు జి.ఉమశ్రీ డిమాండ్ చేశారు. పట్టణంలోని 17వ వార్డు, మండలంలోని రెంటపాళ్లలో నిర్వహించిన సదస్సుల్లో వారు మాట్లాడుతూ కాకినాడ జిల్లా తుని జగన్నాథగిరిలో గురకుల పాఠశాలకు చెందిన బాలికపై మాజీ కౌన్సిలర్ లైంగిక వేధింపులు దుర్మార్గమన్నారు. దేశంలో, రాష్ట్రంలో కూడా మహిళలపై దౌర్జన్యాలు, దాడులు, అత్యాచారాలు జరుగుతున్నాయని, చట్టాలను పటిష్టంగా అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని విమర్శించారు. భేటి బచావో.. భేటి పడావో అని ప్రధాని మోడీ నినాదం ప్రచారానికే



పరిమితమవుతోందన్నారు. పిల్లలు, విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన పెంచాలని, వారికి రక్షణ కల్పించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. దారుణాలకు ఒడిగట్టిన వారిని వేగంగా విచారణ చేసి శిక్షలు అమలు చేయాలని కోరారు. ఆయా కార్యక్రమాల్లో ఐద్వా పల్నాడు జిల్లా అధ్యక్షులు జె.అనూష, పట్టణ అధ్యక్షులు కె.సుధారాణి, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు డి.అమూల్య, ఐద్వా నాయకులు ఎం.రమాకుమారి, ఎస్.స్వాతి, జయలక్ష్మి, నిరంజని, హైమావతి పాల్గొన్నారు.

# స్వర్ణముఖిలో ఇసుక దిబ్బలలో నలుగురు యువకులు గల్లంతు



తిరుపతి రూరల్ :అక్టోబరు26 (సందేశం టైమ్స్):తిరుపతి జిల్లా తిరుపతి రూరల్ మండలంలో వేదాంతపురం సమీపంలో ఉన్న స్వర్ణముఖి నదిలో ఇసుక దిబ్బలపై సరదాగా ఆడుకుంటూ ఈత కోసం స్వర్ణముఖిలోకి దిగిన నలుగురు యువకులు గల్లంతైన సంఘటన సాయంత్రం నాలుగు గంటలకు జరిగింది. వేదాంతపురం పంచాయతీ అగ్రహారంకు చెందిన యువకులు విష్ణు, మణిరత్నం, కృష్ణ, ప్రకాశ్ (17), చిన్న (15), తేజు (19), బాలు (16) ఈత కోసం అగ్రహారం నుండి ఏడు మంది యువకులు సిపిఆర్ విల్లాస్ వెనకాల ఉన్న స్వర్ణముఖి నదిలోకి ఈత కోసం వెళ్లారు. స్వర్ణముఖిలో ఇసుక దిబ్బలు ఉండడంతో ఇసుక దిబ్బలపై కొంతసేపు ఆడుకున్నారు. తరువాత ఈత కోసం స్వర్ణముఖి నదిలోకి దిగారు. ఈత కోసం స్వర్ణముఖి నది నీటి ప్రవాహంలోకి దిగిన ప్రకాశ్ (17), చిన్న (15), తేజు (19), బాలు (16) నీటి ప్రవాహం ఎక్కువ గా రావడంతో తట్టుకోలేక ప్రవాహంలో కొట్టుకుపోయారు. నీటిలో కొట్టుకుపోయిన గ్రహించి ఇసుక దిబ్బలపై ఉన్న యువకులు గట్టిగా అరవడంతో స్థానికులు విష్ణు, మణిరత్నం, కృష్ణలను స్వర్ణముఖిలో నుండి కాపాడారు. స్వర్ణముఖిలో యువకులు గల్లంతైన విషయాన్ని తిరుచానూరు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సర్కిల్ ఇన్స్పెక్టర్ సునీల్ నాయుడు తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని స్వర్ణముఖిలో యువకుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. పోలీసుల గాలింపులలో బాలు(16) దొరికాడు. పోలీసులు వెంటనే బాలు ఛాతిని గట్టిగా అదిమి( సిపిఆర్) ప్రాణాలను కాపాడేందుకు ప్రయత్నించారు. కానీ బాలు అప్పటికే మృతి చెందినట్లు పోలీసులు గుర్తించారు. పోలీసులతోపాటు ఎన్ డి ఆర్ ఎస్ సిబ్బంది స్వర్ణముఖిలో గాలింపులు చేస్తున్నారు. స్వర్ణముఖిలో నలుగురు యువకులు గల్లంతు కావడం, పోలీసుల గాలింపుల చర్యలో బాలు (16) మృతదేహాన్ని బయటకు తీయడంతో అగ్రహారంలో విషాదఛాయలు కలుముకున్నాయి. గల్లంతైన యువకుల తల్లిదండ్రులు బోరుమని విలపిస్తున్నారు. విషయం తెలుసుకున్న స్థానిక శాసనసభ్యులు ఎమ్మెల్యే పులివర్తి వెంకట మణి ప్రసాద్ ( నాని) సంఘటనా స్థలానికి చేరుకుని అధికారులతో చర్చించారు. జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు, ఏ.ఎస్.పి రవి మనోహర్ ఆచారి, డీఎస్పీ బి ప్రసాద్, రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ రామ్మోహన్ రావు, తహశీల్దార్ రామాంజనేయులు నాయక్, స్థానిక టిడిపి నాయకులు, పోలీస్ సిబ్బంది గాలింపు చర్యలను ముమ్మరం చేస్తున్నారు. స్వర్ణముఖి నదిలో యువకులు గల్లంతైన సంఘటన పట్ల ఎమ్మెల్యే పులపర్తి నాని తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. యువకులు స్వర్ణముఖిలో గల్లంతైన విషయాన్ని సీఎం ఓ కార్యాలయానికి ఎమ్మెల్యే పులివర్తి నాని అందజేశారు.

# రోడ్డు అధ్వానం.. వెళ్లాలంటే భయం..

-సత్తెనపల్లి :అక్టోబరు26 (సందేశం టైమ్స్): పట్టణంలోని 10వ వార్డులోని పంచముఖ ఆంజనేయ స్వామి గుడి రోడ్డు అధ్వానంగా ఉంది. ఈ రోడ్డు గుండా వెళ్లే బీసీ హాస్టల్ విద్యార్థులు, నర్సింగ్ కాలేజీ విద్యార్థులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షం వచ్చినప్పుడల్లా ఈ రోడ్డు బురదమయమై, పెద్ద పెద్ద గుంతలు, ముళ్ళ కంప, చెట్లు పాములతో తీవ్ర ఇబ్బందికరంగా ఉంది. రాత్రులు వీధి దీపాలు కూడా వెలగకపోవడంతో మందు బాబులు, ఆకతాయిలు అనుచితంగా ప్రవర్తిస్తున్నారు. వీరు తమ ప్రవర్తనతో స్థానిక మహిళలు, హాస్టల్ విద్యార్థినులు భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. రాత్రులు ఈ రోడ్డు గుండా రాకపోకలు సాగించాలంటే బిక్కుబిక్కుమంటూ వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడింది. మున్సిపల్ అధికారులు జోక్యం చేసుకొని రోడ్డు మరమ్మతులు చేయించాలని, కంపచెట్లను తొలగించి




విధిదీపాలు ఏర్పాటు చేయాలని స్థానికులు, విద్యార్థులు కోరుతున్నారు. రోడ్డు నిర్మాణం కోసం గతంలోనే మున్సిపల్ తీర్మానం చేసినా పనులు మాత్రం చేయడం లేదని స్థానికులంటున్నారు.

# 40శాతం మంది మహిళలకు ఆరోగ్య సమస్యలు

ఒంగోలు కార్పొరేషన్, అక్టోబరు26 (సందేశం టైమ్స్): నేటి ఆధునిక ప్రపంచంలో మహిళలు తమ కుటుంబాల కోసం నిరంతరం శ్రమిస్తున్నారు. ఈక్రమంలో తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడంతో అనేక సమస్యల్లో చిక్కుకుంటున్నారు. మహిళ ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం, ఆ సమాజం ఆరోగ్యంగా ఉంటాయన్న ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు స్వస్థనారీ సశక్తి పరివార్ అభియాన్ అనే వినూత్న కార్యక్రమాన్ని చేపట్టాయి. అందులో భాగంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ పుట్టిన రోజు సందర్భంగా గతనెల 17వ తేదీ నుంచి ఈనెల 2 వరకు ప్రభుత్వ వైద్యశాలలో 'స్వస్థ్ నారీ సశక్తి పరివార్ అభియాన్' శిబిరాలు ఏర్పాటు చేశారు. ప్రతి మహిళకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు చేశారు. 40 శాతం మంది మహిళలు కేన్సర్, రక్తపోటు, మధుమేహం రుగ్మతలతో ఉన్నట్లు గుర్తించారు.

634 క్యాంపులు.. 2,46,800 స్క్రీనింగ్ పరీక్షలు

జిల్లాలో634 మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి 2,46,800 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. 4,800 మందికి ఏఎంసీ పరీ క్షలు, 2,800 ఇమ్యునైజేషన్ సేవలు, 45 వేల మందికి హెచ్‌బీ, 70వేల మందికి హైపర్ టెన్షన్, షుగర్, 32వేల మందికి కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేశారు. వాటితోపాటు సికిల్ సెల్ స్క్రీనింగ్3,200 మందికి నిర్వహించారు. పీఎంజేఏవై,



ఏబీడీఎం కార్డులు 4వేల మందికి మంజూరు చేశారు. 35 మందికి మైనర్, 42 మందికి మేజర్ శస్త్ర చికిత్సలు నిర్వహించారు. 85వేల మందికి టీబీ స్క్రీనింగ్ చేశారు. ఈ పరీక్షల్లో మొత్తం 35 నుంచి 40శాతం వరకు డయాబెటిక్, 5శాతం మందికి హైపర్ టెన్షన్, 5శాతం టీబీ, 12శాతం రక్తహీనత, 10శాతం మంది కేన్సర్ బాధితులు ఉండగా, అందులోబ్రెస్ట్ కేన్సర్‌లే అధికంగా ఉన్నట్లు గుర్తించారు. అలాగే ఈ క్యాంపుల్లో పురుషులు కూడా పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకొన్నారు. మగవారిలో 10శాతం ఓరల్ కేన్సర్, సర్వైకల్ కేన్సర్ ఉన్నట్లు గుర్తించారు.

# ఇఎస్ఐలో నమోదుకు డిసెంబర్ వరకు అవకాశం

కంటోన్మెంట్ అక్టోబరు26 (సందేశం టైమ్స్): ఇఎస్ఐలో ఇంతవరకు నమోదు కాని కార్మికులకు ఈ ఏడాది డిసెంబర్ వరకు అవకాశం కల్పిస్తున్నట్లు ఇఎస్ఐ కార్పొరేషన్ విశాఖపట్నం ప్రాంతీయ కార్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్ విశ్యాంప్రసాద్ తెలిపారు. పలు పరిశ్రమలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు ఈఎస్ఐ లో నమోదు కాని లేదా అంతకంటే ఎక్కువ మంది ఉద్యోగులు కార్మికులు ఉన్న సంస్థలు, కర్మాగారాలు తాము ఎంచుకున్న తేదీని ఇఎస్ఐ కవరేజ్ తేదీగా ప్రకటించి ఇఎస్ఐసి పోర్టల్ ,శార్మ్ సువిధ పోర్టల్ ఎంసిఎ పోర్టల్ ద్వారా నమోదు చేసుకున్నట్లయితే ఆ తేదీ నుండి వారికి ఇఎస్ఐ వర్తిస్తుందన్నారు. అమ్ మినిస్ట్రీ స్కీమ్ 2025 ప్రకారం ఈ ఏడాది మార్చి 31 కంటే ముందు ఇఎస్ఐ ద్వారా లేదా కర్మాగారాలు సంస్థలు గాని కవరేజ్ నిమిత్తం లేదా పెనాల్టీలు నిమిత్తం ఒకరిపై ఒకరు కోర్టులో కేసులు నమోదు చేసుకొని ఇప్పటివరకు పెండింగ్‌లో ఉంటే ఇఎస్ఐ కార్యాలయంలో పరిష్కరించదానికి అవకాశం కల్పిస్తుందన్నారు .ఈ పథకం వచ్చే ఏడాది సెప్టెంబర్ 30 వరకు అమలులో ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఇఎస్ఐ సోషల్ సెక్యూరిటీ ఆఫీసర్ పి.శ్రీనివాస్, ఇఎస్ఐ కార్పొరేషన్ బ్రాంచ్ మేనేజర్ జి.జీవ రత్నం, ఎపిటోరా కంపెనీ హెచ్‌అర్ హెడ్ పి.నారాయణ రావు, హెచ్‌ఆర్ మేనేజర్ సుందర్, ఎజిఎం హెచ్‌ఆర్ సత్యనారాయణ పాల్గొన్నారు

# 3,100 ఎకరాల్లో పంట నష్టం



అక్టోబరు26 (సందేశం టైమ్స్):తాళ్లరేవునాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు జిల్లా వ్యాప్తంగా నేటికి 3,100 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్టు ప్రాథమికంగా గుర్తించామని జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.విజరుకుమార్ అన్నారు. ఇంజరంలో నీట మునిగిన పంట పొలాలను ఆయన పరిశీలించి విలేకరులతో మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా రెండు లక్షల 25 వేల ఎకరాల్లో వరి సాగు చేశారని తెలిపారు. 9 మండలాల్లో 77 గ్రామాల్లో ఈ నష్టం గుర్తించామని, మరో రెండు రోజుల్లో రానున్న వర్షాలకు మరింత నష్టం జరిగే అవకాశం ఉందన్నారు. ఎడి బాబూరావు, ఒఎ ప్రశాంతి, డిసి చైర్మన్ వేగేశ్న భాస్కరరాజు, ఇంజరం సర్పంచ్ ముద్దన శివరామ్ ప్రసాద్, కోరుకొండ కిరణ్ కుమారి, చంటి పాల్గొన్నారు.

# మూసాపేటలోని ఇన్లాండ్ కంటైనర్ డిపోలో అగ్ని ప్రమాదం

ఇంటర్నెట్ డెస్క్, అక్టోబరు26 (సందేశం టైమ్స్): హైదరాబాద్ మూసాపేటలోని ఇన్లాండ్ కంటైనర్ డిపోలో (శనివారం) అగ్ని ప్రమాదం జరిగింది. కస్టమ్స్ క్లియర్ కాని లిక్కర్‌ను కస్టమ్స్ అధికారులు గోడౌన్‌లో భద్ర పరిచారు. లిక్కర్ భద్రపరిచిన గోడౌన్‌లోనే అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. ఉదయం 9 గంటలకు అగ్ని ప్రమాదం సంభవించింది. గోడౌన్ సిబ్బంది ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. వెంటనే హుటాహుటిన ఘటన స్థలికి చేరుకున్న అగ్నిమాపక అధికారులు.. ఫైర్ ఇంజన్లతో మంటలు ఆర్పేశారు. ఈ అగ్నిప్రమాదంలో లిక్కర్ బాటిళ్లు, ఇతర మెటీరియల్స్ కాలి బూడిద అయ్యాయి. షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదం జరిగి ఉండవచ్చని అక్కడివారు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# మద్యం దుకాణాలకు ముగిసిన దరఖాస్తుల ప్రక్రియ



హైదరాబాద్: అక్టోబరు26 (సందేశం టైమ్స్): మద్యం షాపుల లైసెన్సుల కోసం దరఖాస్తుల స్వీకరణ గడువు గురువారంతో ముగిసిందని బాలానగర్ ఎక్సైజ్ ఇన్‌చార్జి సీఐ యాదయ్య ఒక ప్రకటనలో తెలిపారు. బాలానగర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో మొత్తం 42 మద్యం దుకాణాలు ఉండగా లైసెన్సుల కోసం 2,428 మంది, కుత్బుల్లాపూర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో 47 మద్యం దుకాణాలకు 2,713 మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. మేడ్చల్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న 29 మద్యం దుకాణాల కోసం 922 మంది దరఖాస్తు చేసుకున్నట్లు ఆయన వివరించారు. %ఈ నెల 27న ఉప్పల్ ఫీర్జాదిగూడలోని ఇందిరానగర్ కాలనీ సాయినగర్‌లో ఉన్న శ్రీ పలానీ కన్వెన్షన్‌లో మేడ్చల్ కలెక్టర్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎస్‌కే ఫయాజొద్దీన్, ఎక్సైజ్ ఉన్నతాధికారుల సమక్షంలో లక్కీడ్రా తీసి షాపులను అప్పగించనున్నట్లు ఆయన తెలిపారు. వైన్ షాపులను దక్కించుకున్న అభ్యర్థుల లైసెన్సు డిసెంబరు 1, 2025 నుంచి 30-11-2027 వరకు ఉంటుందని ఆయన వెల్లడించారు.

# పటాకులు పేల్చడంతో విద్యార్థులకు గాయాలు



మహబూబ్‌నగర్ అక్టోబరు26 (సందేశం టైమ్స్)::ప్రభుత్వ పాఠశాలలో చదవుకుంటున్న విద్యార్థులు పటాకులు కాల్చడంతో ఇద్దరు విద్యార్థులకు గాయాలైన ఘటన శుక్రవారం ఉదయం మహ బూబ్‌నగర్ రూరల్ మండలంలోని రేగడిగడ్డతండా పం చాయతీలో శుక్రవారం చోటు చేసుకున్నది. వివరాల్లోకి వెళితే.. మహబూబ్‌నగర్‌రూరల్ మండలంలోని రేగడిగడ్డతండా పంచాయతీ పరిధిలో ఉదయం 9 గంటలకు ప్రాథమిక పాఠశాలకు వచ్చారు. %అయితే రెండో తరగతి విద్యార్థి అయిన సాయి దీపావళి పటాకులు కా ల్చుదాం రండి అంటూ విద్యార్థులను బయటకు తీసుకెళ్లాడు. పటాకుల్లో వంకాయ బాంబును వారికి చూయించి దానిలో ఉన్న పౌడర్లు మరో బాంబుపై పోసి కాల్చారు. దీంతో పక్కనే ఉన్న విద్యార్థినులు రుషిక, వసంత, మానసలపై పడడంతో వారి చేతులు కాలడంతో మొఖంపై మిరుగులు పడడంతో గాయాలయ్యాయి. వీరిని వెంటనే మహబూబ్‌నగర్ జనరల్ దవాఖానకు తరలించి వైద్య చికిత్సలు అందిస్తున్నారు.

# ప్రభుత్వ దవాఖానాల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి : కలెక్టర్ సంతోష్





గద్వాల :అక్టోబరు26 (సందేశం టైమ్స్): ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్ అధికారులను ఆదేశించారు. ఇటిక్యాల మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది సమయపాలన పాటించాలని, ప్రజలకు నాణ్యమైన సత్వర సేవలు అందించాలని ఆదేశించారు. ఓపీ(, ఐఎ రోగుల వైద్య సేవలు మరింత మెరుగ్గా పరచాలని తెలిపారు. %ఆసుపత్రుల్లో వంద శాంతం నార్మల్ డెలివరీలు చేయాలన్నారు. గర్భిణీలకు అవగాహన కల్పించి, అవసరమైన ఐరన్, కాల్షియం టాబ్లెట్లు సమయానికి అందించాలన్నారు. హై రిస్క్ ప్రెగ్నెన్సీ ఉన్న గర్భిణీలను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. గర్భిణీల పల్స్ రేట్ చెకప్, స్కానింగ్ సమయానికి జరిగేలా చూసి, వారిని సమయానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వస్తా ఉండేలా ప్రోత్సహించాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ సేవలను సమర్థవంతంగా వినియోగించాలన్నారు. బేబీ వార్మ్, స్టెరిలైజేషన్ పరికరాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సూచించారు. గ్రామాల్లో 30 సంవత్సరాలకు పైబడిన వారిని గుర్తించి వారిలో లో బీపీ, షుగర్ లాంటి వ్యాధులను గుర్తించి అవసరమైన మందులు అందజేయాలన్నారు.

# వృద్ధురాలిని బురిడీ కొట్టించిన కేటుగాళ్లు.. కోటికి పైగా..




హైదరాబాద్:అక్టోబరు26 (సందేశం టైమ్స్): ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాలపై పోలీసులు, ప్రభుత్వాలు ఎన్ని చర్యలు చేపడుతున్న నేరాలు మాత్రం ఆగడం లేదు. దుండగులు మారుతున్న సాంకేతికతను అందిపుచ్చుకుని రోజుకో కొత్త పద్ధతిలో నేరాలకు పాల్పడుతూ.. అమాయకుల నుంచి డబ్బులు కాజేస్తున్నారు. ఈ నేరాలు అన్ని ఇంటర్నెట్ ద్వారా చేయబడేవి కాబట్టి తమను ఎవరు పట్టుకోలేరు అనే ధీమాతో దేశవ్యాప్తంగా సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. తాజాగా బాగ్ అంబర్‌పేట్‌కు చెందిన ఓ వృద్ధురాలి సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడింది. డిజిటల్ అరెస్ట్ పేరుతో వృద్ధురాలి నుంచి కేటుగాళ్లు కోటిన్నర కొట్టేశారు. %వివరాల్లోకి వెళ్తే.. బాగ్ అంబర్‌పేట్‌కు చెందిన ఓ వృద్ధురాలికి ఈనెల ఆకాష్ చౌదరి పేరిట ఫోన్ కాల్ వచ్చింది. 187 మంది చిన్నపిల్లల అక్రమ రవాణా, హత్య కేసులు వృద్ధురాలిపై ఉన్నాయని సైబర్ నేరగాడు భయపెట్టాడు. తనని అరెస్టు చేసేందుకు బెంగళూరు నుంచి వస్తున్నట్టు వృద్ధురాలిని ప్రలోభ పరిచాడు. దీంతో భయపడిన వృద్ధురాలు ఆ కేసులతో తనకు ఇలాంటి సంబంధం లేదని ప్రాధేయపడింది. అనంతరం తమకు సహకరిస్తే కేసు నుంచి బయటపడేస్తామని దుండగుడు నమ్మబలికారు. వృద్ధురాలిని నమ్మించడానికి కేటుగాడు పోలీస్ దుస్తులతో వీడియో కాల్ మాట్లాడాడు. అరెస్ట్ వారెంట్ ఉందని డిజిటల్ అరెస్ట్ చేస్తామని ఇంట్లోనే వృద్ధురాలిని బంధించాడు. దీంతో బయపడిన వృద్ధురాలు.. సైబర్ నేరగాళ్ల సూచనతో కోటిన్నర రూపాయలు వారికి ట్రాన్స్ఫర్ చేసింది. అనంతరం మోసపోయానని గ్రహించిన వృద్ధురాలు సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించింది. వృద్ధురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు.

# నోటిఫికేషన్ విడుదల.. 11వేల 540 కోట్లతో హామ్ రోడ్ల నిర్మాణం



ఇంటర్నెట్ డెస్క్, అక్టోబరు26 (సందేశం టైమ్స్):తెలంగాణలో హామ్ (హైబ్రిడ్ యాన్యుటీ మోడల్) రోడ్ల నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 11వేల 540 కోట్లతో హ్యామ్ రోడ్ల నిర్మాణం చేపట్టనుంది. ఆర్ అండ్ బి శాఖ మొత్తం 32 ప్యాకేజీల్లో 400 రోడ్లు నిర్మాణం చేయనుంది. ఇందుకు సంబంధించి రోడ్డు అభివృద్ధి పనులు 2026లో ప్రారంభం కానున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా కొత్త రోడ్లు, దెబ్బతిన్న రహదారులను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం హామ్ విధానంలో రోడ్లను నిర్మిస్తోంది.త్వరలోనే హామ్ పనులు కార్యరూపం దాల్చనున్నాయి. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో నిర్మించనున్న రోడ్ల కోసం మొత్తం రూ. 11 వేల కోట్లను ప్రభుత్వం విడుదల చేసినట్లు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రకటించారు. ఈ ప్రాజెక్టులో ముఖ్యంగా చిన్న కాంట్రాక్టర్లకు కూడా అవకాశాలు కల్పించనున్నట్లు చెప్పారు. దాదాపు 400 రోడ్ల నిర్మాణ పనులను మొత్తం 32 ప్యాకేజీల ద్వారా చేపట్టనున్నట్లు వెల్లడించారు..ఈ టెండర్లలో చిన్న కాంట్రాక్టర్లు కూడా పాల్గొనేందుకు అర్హులని మంత్రి స్పష్టం చేశారు.

# సర్కారు కాలేజీల్లో పాఠాలుప్రైవేటులో ప్రయోగాలు



హైదరాబాద్, అక్టోబరు26 (సందేశం టైమ్స్):: హైదరాబాద్ నాంపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఎంపీసీ, బైపీసీ చదువుతున్న 120 మంది విద్యార్థులు ప్రాక్టికల్స్ చేద్దామంటే సరైన ప్రయోగశాలలు లేవు. అయితే ఈ కాలేజీకి కిలోమీటరు దూరంలోనే మాసబ్‌ట్యాంకు ప్రభుత్వ పాలిటెక్నిక్ ఉంది. ఇందులో ఇంటర్, పాలిటెక్నిక్ విద్యార్థులకు అవసరమయ్యే, సరిపడే అన్ని వసతులున్నాయి. దీంతో ఇప్పుడు నాంపల్లి ప్రభుత్వ కాలేజీ విద్యార్థులు మాసబ్‌ట్యాంక్ పాలిటెక్నిక్‌కు వెళ్లి అక్కడి వసతులు ఉపయోగించుకోవచ్చు. గచ్చిబౌలిలో ప్రభుత్వ లెదర్ టెక్నాలజీ కాలేజీ ఉంది. ఏటా 180 మంది ఇందులో ప్రవేశాలు తీసుకుంటారు. కోర్సులో భాగంగా నైపుణ్యాలు అందించేందుకు సరిపడా యంత్రాలు ఈ కాలేజీలో లేవు. అయితే కిలోమీటరు దూరంలోనే జి.నారాయణమ్మ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (జీఎన్ఐటీ) కాలేజీ ఉంది. ఇందులో 3డి ప్రింటింగ్, ఏఐ, ఎంఎల్ గ్రాఫిక్ సర్వర్ లాంటి అత్యాధునిక యంత్రాలతో కూడిన అధునాతన ల్యాబ్ ఉంది. ప్రభుత్వ లెదర్ టెక్నాలజీ విద్యార్థులు ఇక్కడి ల్యాబ్‌ను వినియోగించుకొని నైపుణ్యాలను పెంచుకోవచ్చు. ఇలా ప్రభుత్వ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులు సమీపంలోని ఇతర ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లోని వసతులను ఉపయోగించుకునే సరికొత్త విధానం రాష్ట్రంలో అందుబాటులోకి వచ్చింది. టీ-స్టెమ్ (సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్ ఫెసిలిటీస్ మ్యాప్)ను ఇంటర్ బోర్డు అమల్లోకి తెచ్చింది. సరైన వసతులు లేని కారణంగా విద్యార్థులు నైపుణ్యాలకు దూరం కాకూడదన్న లక్ష్యంతో ప్రభుత్వ ఆదేశాలతో సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ (సీజీజీ) దీన్ని అభివృద్ధి చేసింది. ఇందుకోసం విద్యార్థులు ముందుగా రీరీర్ట్.ట్బరుు.ఛిజజ.జౌ౦.జ్ఞీ? వెబ్‌సైట్లో రిజిస్టర్ చేసుకోవాలి. పేరు, కాలేజీ, కోర్సు వివరాలు, ఫోన్‌నంబర్ నమోదు చేయాలి. వీరికి కావాల్సిన ప్రయోగశాలలున్న సమీప కాలేజీల వివరాలు అందిస్తారు. ఈ సేవలను రాష్ట్రంలోని 436 ప్రభుత్వ జూనియర్ కాలేజీల విద్యార్థులతోపాటు కేజీబీవీ, టీఎసఆర్జేసీ, ఇతర ప్రభుత్వ గురుకులాల విద్యార్థులూ వినియోగించుకోవచ్చు. దీన్ని ప్రయోగాత్మకంగా ఈనెల 23న 4 కాలేజీల్లో విజయవంతంగా చేపట్టారు. శనివారం నుంచి ఈ విధానం అమల్లోకి రానుంది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని కాలేజీల విద్యార్థులకు కొత్త విధానం అందుబాటులోకి తీసుకువస్తున్నట్టు విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా తెలిపారు. ఇంటర్ విద్యకు అవసరమయ్యే ప్రయోగ శిక్షణ అందించడంతోపాటు సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్‌లో ఆసక్తి ఉన్న విద్యార్థులు సైతం సమీపంలోని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లోని వసతులను పూర్తిగా వినియోగించుకోవచ్చని ఇంటర్ విద్య కార్యదర్శి కృష్ణ ఆదిత్య తెలిపారు. దీని కోసం ఇప్పటికే ప్రైవేటు కాలేజీలతో ఇంటర్ బోర్డు ఒప్పందాలు కుదుర్చుకుంది.

# సోయాబీన్ పంట వెంటనే కొనాలి.. బీఆర్ఎస్ నాయకుల డిమాండ్



జైనథ్,అక్టోబరు26 (సందేశం టైమ్స్): సోయాబీన్ పంటను వెంటనే కొనాలని జైనథ్ మండల మాజీ ఎంపీపీ మార్సెట్టి గోవర్ధన్, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి గణేశ్ యాదవ్ డిమాండ్ చేశారు. జైనథ్‌లోని మార్కెట్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేతికి వచ్చిన పంట అకాల వర్షాలతో తడిసిపోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఎంపీ గొడం నగేశ్, కేంద్ర ప్రభుత్వం సోయాబీన్‌ను మద్దతు ధరకు కొనుగోలు చేస్తామన్న మాట కాగితాలకే పరిమితమైందన్నారు. మద్దతు ధర కంటే తక్కువ రేటుకు దళారులు కొనడంతో రైతులు నష్టపోతున్నారన్నారు. %కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులు నిండా మునుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పంటను కొనకపోతే కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. కిసాన్ యా ప్ ద్వారా కొనుగోలు విధానాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మార్కెట్ అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ భోరజ్ మండలాధ్యక్షుడు ఊశన్న, నాయకులు పట్టెపు విలాస్, పీ వెంకట్ రెడ్డి, సంతోష్ రెడ్డి, గంగన్న, విలాస్, వెంకన్న, కొరెడ్డి నర్సింగ్, పురుషోత్తం యాదవ్, మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.



# క్రీడావార్తలు



## భారత్‌లో క్రికెట్‌కు ఎప్పటికీ ఆ పరిస్థితి రాదు..

## బ్రెట్ లీ ఆసక్తికర వ్యాఖ్యలు




ఆధునిక క్రికెట్‌కు భారత్ కేంద్రంగా మారిందని, అక్కడివారికి ఆట పట్ల ఉన్న అంకిత భావమే అందుకు కారణమని ఆస్ట్రేలియా మాజీ ఫాస్ట్ బౌలర్ బ్రెట్ లీ వ్యాఖ్యానించాడు. క్రికెట్‌ను భారీ ఆదాయ వనరుగా మార్చడంలో టీమిండియా కీలక పాత్ర పోషించిందని, భారత్‌లో క్రికెట్‌కు ఎప్పటికీ ఆదరణ తగ్గదని బ్రెట్ లీ అభిప్రాయపడ్డాడు. భారత్‌తో పోల్చుకుంటే ఆస్ట్రేలియాలో క్రికెట్‌కు పరిమితులు ఎక్కువగా ఉంటాయని అన్నాడు భారతీయుల వల్లే క్రికెట్ నడుస్తోందని, బ్రెజిల్‌లో ఫుట్‌బాల్‌కు ఆదరణ తగ్గే రోజు వస్తుందేమో గానీ, భారత్‌లో క్రికెట్‌కు ఆదరణ ఎప్పటికీ తగ్గదని బ్రెట్‌లీ అభిప్రాయపడ్డాడు. 'ఆస్ట్రేలియాలో ఎంత ప్రచారం చేసినా క్రికెట్‌కు ఆదరణ ఉండదు. భారత్‌లో ఆ ఇబ్బంది లేదు. అక్కడ క్రికెట్‌ను అభిమానించే కోట్ల మంది ఉన్నారు. అక్కడి కోట్ల మంది జనాభాలో క్రికెట్ ఇష్టపడని వారు చాలా తక్కువ సంఖ్యలో ఉంటారు. భారత్‌తో పోల్చుకుంటే ఆస్ట్రేలియాలో క్రికెటర్లకు పెద్దగా గుర్తింపు ఉండద'ని బ్రెట్ లీ పేర్కొన్నాడు.ప్రస్తుతం టీ-20 క్రికెట్‌ను వీక్షించే వారి సంఖ్య విపరీతంగా పెరిగిందని, ఇప్పటితరం పిల్లలు అంతా వేగంగా జరిగిపోవాలని కోరుకుంటున్నారని బ్రెట్ లీ అన్నాడు. ఏ ఫార్మాట్‌లో అయినా క్రికెట్ చాలా కాలం మనుగడ సాధిస్తుందని, భారత్ వంటి దేశాల అండతో మరింత పైకి ఎదిగినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని బ్రెట్ లీ ఆశాభావం వ్యక్తం చేశాడు.

## నితీశ్‌ను అందుకే పక్కన పెట్టారా..?




ఆస్ట్రేలియాతో భారత్ మూడో వన్డే సిరీస్ ఆడుతోంది. దీని కోసం ప్రకటించిన భారత తుది జట్టులో ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి(%చీఱ్ష్ట్రఱంష్ట్ర ఖబఝఱతీ =వంఎవ%)కి చోటు దక్కలేదు. ఈ సిరీస్‌తోనే వన్డేల్లోకి అడుగుపెట్టిన నితీశ్‌ను ఎందుకు పక్కన పెట్టారనే సందేహం అందరిలో మొదలైంది. ఇప్పటికే ముగ్గురు ఆల్‌రౌండర్లతో ఆడించడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తిన సంగతి తెలిసిందే. ఇప్పటికే ఆసీస్ 2-0తో సిరీస్ సొంతం చేసుకున్నప్పటికీ ఈ నామమాత్రపు మ్యాచ్‌లో గెలవాలన్న ఉద్దేశంతో రెండు మార్పులతో టీమిండియా బరిలోకి దిగింది.గాయం కారణంగా నితీశ్, అర్ష్‌దీప్‌లను పక్కన పెట్టి వీరి స్థానాల్లో కుల్‌దీప్, ప్రసిద్ధ్ కృష్ణను తీసుకుంది. తాజాగా నితీశ్ గాయంపై బీసీసీఐస్పందించింది. 'రెండో వన్డే ఆడుతున్నప్పుడు నితీశ్ ఎడమ తొడ కండరాలు పట్టేశాయి. అందుకే మూడో వన్డే సెలక్షన్ కోసం అతడు అందుబాటులో లేడు. బీసీసీఐ మెడికల్ టీమ్ అతడి పరిస్థితిని పర్యవేక్షిస్తోంది' అని వెల్లడించింది. ఈ క్రమంలో నితీశ్ టీ20 సిరీస్‌లో ఆడటంపై అభిమానుల్లో అనుమానం కలుగుతోంది. మరో మూడు రోజుల్లోనే ఆసీస్‌తో భారత్ టీ20 సిరీస్ ఆడనుంది.కలిసిరాని టాస్..టీమిండియాకు టాస్ కలిసి రావడం లేదు. వన్డేల్లో వరుసగా 18వ సారి భారత్ టాస్ ఓడింది. కెప్టెన్లు మారినా టాస్ విషయంలో మాత్రం మార్పు రావకపోవడం గమనార్హం. చివరిసారిగా వన్డేల్లో 2023 భారత్ వరల్డ్ కప్‌లో న్యూజిలాండ్‌పై టాస్ నెగ్గింది. ఆ తర్వాత నుంచి ఇప్పటి వరకు టీమిండియా ఒక్కసారి కూడా టాస్ గెలవలేదు. సిడ్నీ వేదికగా జరుగుతున్న మూడో వన్డేలో మిచెల్ మార్ష్‌టాస్ నెగ్గి బ్యాటింగ్ ఎంచుకున్నాడు.

## రాణించిన హర్షిత్ రాణా..

## టీమిండియా టార్గెట్ 237..




ఆస్ట్రేలియాతో మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా సిడ్నీలో జరుగుతున్న చివరి వన్డే మ్యాచ్‌లో టీమిండియా బౌలర్లు చెలరేగారు. హర్షిత్ రాణా (4/39)తో రాణించడంతో ఆస్ట్రేలియా స్వల్ప స్కోరుకే పరిమితమైంది. ఈ మ్యాచ్‌లో టీమిండియా బౌలర్లందరూ వికెట్లు దక్కించుకోవడం విశేషం. వీరి ధాటికి ఆస్ట్రేలియా 236 పరుగులకే ఆలౌటైంది. టీమిండియా ముందు 237 పరుగుల విజయ లక్ష్యాన్ని నిర్దేశించింది టాస్ గెలిచిన ఆసీస్ కెప్టెన్ మిచెల్ మార్ష్ బ్యాటింగ్ ఎంచుకున్నాడు. బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియాకు శుభారంభమే లభించింది. తొలి వికెట్‌కు మిచెల్ మార్ష్ (41), ట్రావిస్ హెడ్ (29) 61 పరుగులు జోడించి భారత బౌలర్లను బెంబేలెత్తించారు. తర్వాత వచ్చిన మాట్ షార్ట్ (30) కూడా కీలక ఇన్నింగ్స్ ఆడాడు. మాట్ రెన్ షా (56) హాఫ్ సెంచరీ చేశాడు. ఒక దశలో 183/4తో పటిష్ట స్థితిలో నిలిచిన ఆస్ట్రేలియా సులభంగా 280 పరుగులు చేస్తుందనిపించింది. అయితే మరో 50 పరుగులు మాత్రమే చేసి 46.4 ఓవర్లలో 236 పరుగులకే ఆలౌటైంది %హర్షిత్ రాణా 4 వికెట్లతో ఆసీస్ ఆశలపై నీళ్లు జల్లాడు . వాషింగ్టన్ సుందర్ రెండు కీలక వికెట్లు పడగొట్టాడు. అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, ప్రసిద్ధ్ కృష్ణ, సిరాజ్ ఒక్కో వికెట్ పడగొట్టారు. మొదటి రెండు మ్యాచ్‌ల్లోనూ ఓటమిని చవిచూసిన టీమిండియా ఈ మ్యాచ్‌లో ఎలాగైనా గెలిచి క్లీన్‌స్వీప్ అవమానాన్ని తప్పించుకోవాలని కృతనిశ్చయంతో ఉంది. మరి, టీమిండియా బ్యాటర్లు ఎలా ప్రతిస్పందిస్తారో చూడాలి.

## టాస్ మళ్లీ ఆస్ట్రేలియాదే..

## మొదటి బ్యాటింగ్ ఎవరిదంటే..



ఆస్ట్రేలియాతో మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా ఈ రోజు సిడ్నీలో చివరి వన్డే మ్యాచ్ ప్రారంభమైంది. మొదటి రెండు మ్యాచ్‌ల్లోనూ ఓటమిని చవిచూసిన టీమిండియా ఈ మ్యాచ్‌లో ఎలాగైనా గెలిచి క్లీన్‌స్వీప్ అవమానాన్ని తప్పించుకోవాలని కృతనిశ్చయంతో ఉంది. శుభ్‌మన్ గిల్ సారథ్యంలోని టీమిండియా ఈ మూడు వన్డేల సిరీస్‌ను ఇప్పటికే కోల్పోయింది. ఈ నేపథ్యంలో ఈ రోజు సిడ్నీలో చివరి వన్డే మ్యాచ్ జరుగుతోంది ఈ వన్డే సిరీస్‌లో ఆస్ట్రేలియా జట్టుకు మిచెల్ మార్ష్ సారథ్యం వహించనున్నాడు. టాస్ గెలిచిన ఆసీస్ కెప్టెన్ మిచెల్ మార్ష్ బ్యాటింగ్ ఎంచుకున్నాడు ఈ సిరీస్‌లో ఒక్కసారి కూడా టీమిండియా కెప్టెన్ గిల్ టాస్ గెలవలేదు. మొదటి మ్యాచ్ ఆడిన జట్టుతోనే భారత్ బరిలోకి దిగుతోంది. తొలి రెండు వన్డేల్లోనూ పెద్దగా ప్రభావం చూపలేకపోయిన అర్ష్‌దీప్ సింగ్, నితీష్ కుమార్ రెడ్డిలను పక్కన పెట్టారు. వారి స్థానంలో కుల్దీప్ యాదవ్, ప్రసిద్ధ్ కృష్ణలకు చోటు కల్పించారు.భారత్: రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, ప్రసిద్ధ్ కృష్ణ, హర్షిత్ రాణా, సిరాజ్, కుల్దీప్ యాదవ్ ఆస్ట్రేలియా: ట్రావిస్ హెడ్, మిచెల్ మార్ష్, మాథ్యూ షార్ట్, అలెక్స్ క్యారీ, మ్యాట్ రెన్‌షా, కూపర్ కానోలి, మిచెల్ ఓవెన్, మిచెల్ స్టార్క్, ఆడమ్ జంపా, నాథన్ ఎల్లిస్, జోష్ హాజెల్‌వుడ్

## టీమిండియాకు షాక్.. శ్రేయస్ అయ్యర్‌కు తీవ్ర గాయం!




ఆస్ట్రేలియా పర్యటనలో టీమిండియాను గాయాల బెడద వేధిస్తోంది. ఇప్పటికే తొడ కండరాల గాయంతో ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి మూడో వన్డేకు దూరమైన విషయం తెలిసిందే. తాజాగా స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ ఈ జాబితాలో చేరాడు. సిడ్నీ వేదికగా జరుగుతున్న ఆఖరి మ్యాచ్‌లో క్యాచ్ అందుకునే క్రమంలో తీవ్రంగా గాయపడ్డాడు. 34వ ఓవర్‌లో హర్షిత్ రాణా వేసిన బంతిని అలెక్స్ కేరీ గాల్లోకి ఆడాడు. శ్రేయస్ వెనక్కి పరుగెడుతూ డైవ్ చేసి క్యాచ్ అందుకున్నాడు. అయితే ఈ క్రమంలో కిందపడటంతో అతడి ఎడమ భుజం నేలకు బలంగా తాకింది. దీంతో అతడి ఎడమ పక్కటెముకలకు తీవ్ర గాయమైనట్లు అనిపించింది. నొప్పితో విలవిల్లాడుతూ శ్రేయస మైదానాన్ని వీడాడు. దీంతో అయ్యర్ బ్యాటింగ్‌కి దిగుతాడా? లేదా? అనేది సందేహంగా మారింది. శ్రేయస్ బ్యాటింగ్‌కు దిగకపోతే టీమిండియా9 మంది బ్యాటర్లతోనే ఆడాల్సి ఉంటుంది.మరోవైపు ఆసీస్ 236 పరుగులకు ఆలౌటైంది. 124-2తో పటిష్ట స్థితిలో ఉన్న కంగారూలు భారత బౌలర్ల ధాటికి కుప్పకూలారు. హర్షిత్ రాణా 4 వికెట్లతో అద్భుత ప్రదర్శన చేశాడు. సుందర్ 2, సిరాజ్, అక్షర్, ప్రసిద్ధ్, కుల్‌దీప్ తలో వికెట్ పడగొట్టారు. భారత్ టార్గెట్ 237 పరుగులు. మరి టీమిండియా వైట్ వాష్ నుంచి తప్పించుకుంటుందా? లేదా? చూడాల్సి ఉంది.

## తుది అంకానికి చేరిన పీకేఎల్..

## గెలుపెవరిదో?




ప్రో కబడ్డీ లీగ్ సీజన్-12 చివరి అంకానికి చేరుకుంది. రెండు నెలల పాటు ఉత్కంఠబరితంగా సాగిన కబడ్డీ.. అసలు సిసలు సమరానికి సిద్ధమైంది. హోరాహోరి మ్యాచ్‌లతో లీగ్ దశ ముగియగా.. ఇవాళ (శనివారం) నుంచి ప్లే ఆఫ్స్ ప్రారంభం కానున్నాయి. మొత్తం 12 జట్లు ఈ సీజన్‌లో తలపడగా.. ఎనిమిది జట్లు తర్వాతి దశకు అర్హత సాధించాయి. గతంలో కంటే భిన్నంగా కొనసాగుతున్న ఈ సీజన్‌లో టాప్-4లో నిలిచిన జట్లు నేరుగా క్వాలిఫయర్ ఆడనున్నాయి. తర్వాతి నాలుగు జట్లు ప్లే ఇన్ మ్యాచ్‌లు ఆడతాయి.పాయింట్ల పట్టికలో తొలి రెండు స్థానాల్లో నిలిచిన పుణేరి పల్టన్, దబంగ్ ఢిల్లీ మధ్య క్వాలిఫయర్-1 జరగనుంది. ఇందులో గెలిచిన టీమ్ నేరుగా ఫైనల్ చేరుతుంది. ఓడిన జట్టుకు క్వాలిఫయర్-2లో మరో అవకాశం దక్కుతుంది. ఐదు, ఎనిమిది స్థానాల్లో నిలిచిన జట్లకు.. ఆరు, ఏడు స్థానాలు దక్కించుకున్న జట్లకు మధ్య ప్లే ఇన్ మ్యాచ్‌లు జరుగుతాయి. ప్లే ఇన్ మ్యాచ్ విజేతలు ఎలిమినేటర్-1 ఆడతారు. 3, 4 స్థానాల్లో నిలిచిన జట్లు మినీ క్వాలిఫయర్ ఆడతాయి. ఓడిన జట్టు ఎలిమినేటర్-2 ఆడుతుంది. ఎలిమినేటర్-3 విజేత క్వాలిఫయర్-2లో తలపడతుంది. అందులో గెలిచిన జట్టు నేరుగా ఫైనల్ చేరుతుంది.తెలుగు టైటాన్స్ ఫైనల్ చేరాలంటే?పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంలో నిలిచిన తెలుగు టైటాన్స్(%ఁవశ్రీబస్త్రబ ుఱ్ఖఱఅం%) మినీ క్వాలిఫయర్ ఆడనుంది. ఇందులో గెలిస్తే ఎలిమినేటర్-3కి అర్హత సాధిస్తుంది. ఈ మ్యాచ్‌లో ఎలిమినేటర్-2 విజేతతో తలపడతుంది. ఈ మ్యాచ్‌లో కూడా గెలిస్తేనే క్వాలిఫయర్-2కు అర్హత సాధిస్తుంది. తర్వాత క్వాలిఫయర్-1లో ఓడిన జట్టుతో తలపడి గెలిస్తే ఫైనల్ చేరుతుంది. కాగా ఈ సీజన్‌లో అద్భుత ప్రదర్శన చేసిన తెలుగు టైటాన్స్ 18 మ్యాచ్‌ల్లో 10 విజయాలు సాధించింది.

## ఇదే చివరి ఛాన్స్.. సిడ్నీలో అభిమానుల

## కళ్లన్నీ రోహిత్, కోహ్లీ పైనే..




ఆస్ట్రేలియాతో మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా చివరి వన్డే (శనివారం) జరగబోతోంది. తొలి రెండు మ్యాచ్‌లలో ఓటమి పాలైన టీమిండియా సిరీస్‌ను కోల్పోయింది. ఇక, క్లీన్ స్వీప్ అవమానం నుంచి తప్పించుకోవడం ఒకటే ఇప్పుడు టీమిండియా ముందున్న లక్ష్యం. ఈ నేపథ్యంలో ఈ రోజు సిడ్నీలో మూడో వన్డే జరగబోతోంది. ఈ మ్యాచ్ ఆస్ట్రేలియా గడ్డపై సీనియర్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీకి దాదాపు చివరి వన్డే మ్యాచ్ అయ్యే అవకాశం ఉంది రాబోయే రెండేళ్లలో ఆస్ట్రేలియాలో టీమిండియాకు మరో వన్డే సిరీస్ లేదు. ఈ నేపథ్యంలో ఈ ఇద్దరు దిగ్గజాలకు ఇదే చివరి ఆస్ట్రేలియా పర్యటన కావొచ్చు దీంతో వీరిద్దరూ కలిసి భారత్‌ను వైట్‌వాష్ నుంచి కాపాడతారో, లేదో చూడాలి. ఇప్పటికే సిరీస్ కోల్పోయిన భారత జట్టు, ఆస్ట్రేలియా చేతిలో మొత్తం మ్యాచ్‌లలో ఓడిపోయే అవమానం నుంచి తప్పించుకోవాలంటే ఈ ఇద్దరు సీనియర్లు తమ ప్రతాపం చూపించాల్సిందే. దీంతో సిడ్నీలో అభిమానుల కళ్లన్నీ రోహిత్, కోహ్లీపైనే ఉన్నాయి %సిడ్నీ మైదానం భారత్‌కు అత్యంత కఠినమైన సవాలు విసరనుంది.

# బిజినెస్



## పసిడి ప్రియులకు అలర్ట్..

## బంగారం ధర మరికొంచెం పెరిగింది..




ఆల్ టైమ్ రికార్డ్ స్థాయిల నుంచి క్రమంగా దిగి వస్తున్న బంగారం ధర శనివారం ట్రేడింగ్‌లో స్వల్పంగా పెరిగింది. దీపావళి తర్వాత బంగారం ధర భారీగా తగ్గిన సంగతి తెలిసిందే. అంతర్జాతీయంగా బంగారం ఔన్స్ ధర తగ్గడంతో దేశీయంగా కూడా పసిడి ధరలు క్రమంగా దిగివచ్చాయి.. అయితే శనివారం ట్రేడింగ్‌లో మాత్రం బంగారం స్వల్ప పెరుగులను నమోదు చేసింది.శనివారం (అక్టోబర్ 25న) మధ్యాహ్నం 12 గంటల సమయంలో హైదరాబాద్‌లో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 1, 25, 620కి చేరింది. నిన్నటితో పోల్చుకుంటే 125 రూపాయల మేర పెరిగింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 1, 15, 150కి చేరింది . నిన్నటితో పోల్చుకుంటే 115 రూపాయల మేర పెరుగుదల నమోదు చేసింది. ఇక, దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 1, 25, 770కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 1, 15, 300కి చేరుకుంది.

## బ్యాంకు ఖాతాదారులకు

## కేంద్రం మరో గుడ్ న్యూస్




న్యూఢిల్లీ, అక్టోబర్ 24: బ్యాంకు ఖాతాలు, లాకర్లు ఉన్న వారికి ఇప్పటివరకూ ఒకరినే నామినీగా పేర్కొనే అవకాశం ఉండేది. అయితే ఈ అంశంపై కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై నలుగురిని నామినీగా ఉంచే వీలు కల్పించింది. కేంద్రం తీసుకు వచ్చిన ఈ కొత్త నిబంధనలు ఈ ఏడాది నవంబర్ 1వ తేదీ నుంచి అమల్లోకి రానుంది. భారత్‌లోని మొత్తం బ్యాంకుల్లో దాదాపు రూ. 67 వేల కోట్లకు పైగా నగదు ఎవరూ వెనక్కి తీసుకోకుండా అలాగే ఉండిపోయింది.అందుకు వివిధ కారణాలు ఉన్నట్లు కేంద్రం గుర్తించింది. అంటే అకౌంట్ ఉన్న వ్యక్తి మరణించిన తర్వాత.. ఉన్న ఒక్క నామినీ అందుబాటులో లేకపోవడం వల్ల ఇలా జరుగుతుందని భావిస్తుంది. దీంతో కుటుంబసభ్యులు.. నగదు వెనక్కి తీసుకోవడంలో పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు గుర్తించింది. వీటిని పరిష్కరించేందుకు కేంద్రం ఈ కొత్త నిబంధనలు తీసుకు వచ్చింది. ఈ నిబంధనలు బ్యాంక్ సేవింగ్ ఖాతా, ఎఫ్‌డీ, ఆర్డీ ఖాతాలతోపాటు లాకర్లకు సైతం వర్తిస్తాయి.ఇక నవంబర్ 1వ తేదీ నుంచి మీ ఖాతాకు ఒకేసారి నలుగురి నామినీలగా పేర్కొనవచ్చు. అంతేకాదు.. ఎవరికి ఎంత వాటా వెళ్లాలనేది మీరే నిర్ణయించుకోవచ్చు. ఒకరి తర్వాత మరొకరు.. నలుగురు నామినీలను వరుస క్రమంలోనూ ఏర్పాటు చేయవచ్చు. అంటే మొదటి నామినీ అందుబాటులో లేకుంటే.. రెండో నామినీకి ఆ అర్హత వస్తుంది. ఇలా నలుగురిలో ఎవరుంటే వారికి అర్హత లభిస్తుంది. నామినీ పేర్లు నమోదు చేసేటప్పుడు.. వారి ఫోన్ నెంబర్లతోపాటు ఈ-మెయిల్ ఐడీ తదితర వివరాలను అందజేయాల్సి ఉంటుంది. అందువల్ల బ్యాంకు వారిని సులభంగా సంప్రదించవచ్చు.

## ట్రాన్స్‌ఫార్మర్ల తయారీలోకి

## ప్రీమియర్ ఎనర్జీస్



హైదరాబాద్ కేంద్రంగా ఉన్న సోలార్ సెల్స్, మాడ్యూల్స్ తయారీ సంస్థ ప్రీమియర్ ఎనర్జీస్ లిమిటెడ్.. ట్రాన్స్‌ఫార్మర్ల తయారీలోకి ప్రవేశించింది. హైదరాబాద్‌కు చెందిన ట్రాన్స్‌కాన్ ఇండస్ట్రీస్ ఈక్విటీలో 51 శాతం వాటాను చేజిక్కించుకోవటం ద్వారా ఈ విభాగంలోకి అడుగుపెట్టినట్లు వెల్లడించింది. ఈ 51 శాతం వాటాను రూ.500.3 కోట్లకు కొనుగోలు చేసినట్లు కంపెనీ తెలిపింది. కాలుష్య రహిత ఇంధన రంగంలో సమగ్ర కంపెనీగా ఎదిగేందుకు ఈ కొనుగోలు దోహదం చేస్తుందని ప్రీమియర్ ఎనర్జీస్ పేర్కొంది. ట్రాన్స్‌కాన్.. విద్యుదుత్పత్తి, పంపిణీ సంస్థలకు అవసరమైన ట్రాన్స్‌ఫార్మర్లు తయారు చేస్తోంది.పుణె కంపెనీలోనూ వాటా: ట్రాన్స్‌కాన్ ఇండస్ట్రీసతో పాటు పుణె కేంద్రంగా పనిచేసే కేసోలార్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ ఈక్విటీలోనూ ప్రీమియర్ ఎనర్జీస్ రూ.86.7 కోట్లతో 51 శాతం వాటా చేజిక్కించుకుంది. మిగతా 49 శాతం వాటాను సిర్మా ఎస్‌జీఎస్ టెక్నాలజీస్ లిమిటెడ్ సంస్థ రూ.83.3 కోట్లకు కొనుగోలు చేసింది.

## డాక్టర్ రెడ్డీస్ లాభం రూ.1,437 కోట్లు

**ఆదాయంలో 10 శాతం వృద్ధి**
**రూ.2,750 కోట్ల మిగులు నిధులు**
**కొనుగోళ్లు, లైసెన్సింగ్ ఒప్పందాలపై దృష్టి**




డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్.. సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసికంలో ప్రోత్సాహకర ఫలితాలను ప్రకటించింది. జూలై-సెప్టెంబరు త్రైమాసికానికి గాను కంపెనీ కన్సాలిడేటెడ్ నికర లాభం 14.5 శాతం వృద్ధి చెంది రూ.1,437 కోట్లుగా నమోదైంది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో లాభం రూ.1,255 కోట్లుగా ఉంది. సమీక్షా త్రైమాసికంలో మొత్తం రెవెన్యూ కూడా 9.8 శాతం వృద్ధితో రూ.8,016 కోట్ల నుంచి రూ.8,805 కోట్లకు చేరుకుంది. సెప్టెంబరు త్రైమాసికంలో బ్రాండెడ్ మార్కెట్లలో పనితీరు మెరుగ్గా ఉండటంతో పాటు నికోటిన్ రీప్లేసమెంట్ థెరపీ (ఎన్ఆర్‌టీ) విభాగం నిలకడగా కొనసాగటం కలిసి వచ్చిందని డాక్టర్ రెడ్డీస్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ (సీఎఫఓ) ఎంవీ నరసింహం అన్నారు.అమెరికా ఆదాయాల్లో 13% క్షీణత: సెప్టెంబరు త్రైమాసికంలో అమెరికా మార్కెట్ నుంచి ఆదాయాలు 13 శాతం తగ్గినట్లు డాక్టర్ రెడ్డీస్ వెల్లడించింది. ఈ కాలంలో అమెరికా ఆదాయాలు రూ.3,728 కోట్ల నుంచి రూ.3,241 కోట్లకు తగ్గినట్లు పేర్కొంది. లెనాలీడొమైడ్ సహా కొన్ని కీలక ఉత్పత్తుల ధరలు గణనీయంగా తగ్గటమే ఇందుకు కారణమని తెలిపింది. అయితే కొత్త ఉత్పత్తుల విడుదల పెరగటం, విదేశీ మారక ఆదాయం సానుకూలంగా ఉండటం కొంత కలిసివచ్చిందని పేర్కొంది.యూరప్, భారత్ ఆదాయాల్లో వృద్ధి: ఎన్ఆర్‌టీ పోర్టుఫోలియో కొనుగోలుతో యూరప్ మార్కెట్ల నుంచి ఆదాయాలు ఏకంగా 138 శాతం వృద్ధితో రూ.577 కోట్ల నుంచి రూ.1,376 కోట్లకు చేరుకున్నట్లు సీఎఫఓ నరసింహం తెలిపారు. భారత మార్కెట్ ఆదాయాలు కూడా 13 శాతం వృద్ధితో రూ.1,397 కోట్ల నుంచి రూ.1,578 కోట్లకు పెరిగినట్లు పేర్కొన్నారు. వర్ధమాన మార్కెట్ల ఆదాయాలు కూడా రూ.1,455 కోట్ల నుంచి రూ.1,654 కోట్లకు పెరిగాయి. కాగా కంపెనీ వద్ద రూ.2,750 కోట్ల మిగులు నిధులు ఉన్నాయని పేర్కొంది. అలాగే కొనుగోళ్లు, లైసెన్సింగ్ ఒప్పందాలపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించనున్నట్లు తెలిపింది.

సుంకాల ప్రభావం లేదు

ఫార్మాపై అమెరికా సుంకాల ప్రభావం ప్రస్తుతానికైతే ఏమాత్రం లేదని సీఈఓ ఎరెజ్ ఇజ్రాయెలీ అన్నారు. అంతేకాకుండా సుంకాలకు సంబంధించి ఎలాంటి మార్గదర్శకాలు కూడా అందుకోలేదని ఆయన పేర్కొన్నారు. అయితే బయోలాజిక్స్‌పై ఈ ప్రభా వం ఎంత ఉంటుందనే విషయాన్ని మాత్రం పరిశీలించాల్సి ఉంటుందని ఇజ్రాయెలీ తెలిపారు. కాగా వచ్చే ఏడాది పేటెంట్ గడువు తీరనున్న మధుమేహం, ఊబకాయం చికిత్స లో వినియోగించే సెమాగ్లుటైడ్ ఔషధాన్ని భారత్ సహా పలు మార్కెట్లలోకి విడుదల చేయనున్నట్లు ఆయన చెప్పారు.

## ఐపీఓలో పెట్టుబడులకు బ్యాంకు రుణం




**వ్యక్తులకు రూ.25 లక్షల వరకు లోన్**
**కొనుగోళ్ల కోసం కంపెనీలకు ఫండింగ్..**
**బ్యాంకులకు ఆర్‌బీఐ ముసాయిదా మార్గదర్శకాలు**

ముంబై: తొలి పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీఓ), మలి విడత పబ్లిక్ ఆఫరింగ్ (ఎఫ్‌పీఓ) లేదా ఎంప్లాయీ స్టాక్ ఆప్షన్ ప్లాన్ (ఈఎసఓపీ) ద్వారా షేర్లను కొనుగోలు చేసేందుకు వ్యక్తుల (ఇండివిడ్యువల్స్)కు బ్యాంకులు రుణాలిచ్చేందుకు వీలుగా భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) ముసాయిదా నిబంధనలను శుక్రవారం జారీ చేసింది. అలాగే, భారత కంపెనీల వ్యూహాత్మక కొనుగోళ్లు, విలీనాలకు కూడా బ్యాంకులు నిధులు సమకూర్చేందుకూ అవసరమైన ముసాయిదా నిబంధనలను కూడా విడుదల చేసింది. హేతుబద్ధీకరించిన నిబంధనలను 2026 ఏప్రిల్ 1 నుంచి అమలు చేయాలని ఆర్‌బీఐ ప్రతిపాదించింది. తద్వారా వ్యక్తులు.. పబ్లిక్ ఇష్యూల్లో పెట్టుబడులు పెట్టేందుకు, కార్పొరేట్ కంపెనీలు ఇతర సంస్థల్లో వాటాలు కొనుగోలు చేసేందుకు అవసరమైన నిధుల సమీకరణకు అవకాశాలు పెరగనున్నాయి. ఈ ముసాయిదా మార్గదర్శకాలపై నవంబరు 21లోగా అభిప్రాయాలు తెలపాలని సంబంధిత వర్గాలను ఆర్‌బీఐ కోరింది.సబ్‌స్క్రిప్షన్ విలువలో 75% రుణం: భారతీయ రిజర్వ్ బ్యాంక్ (కమర్షియల్ బ్యాంక్స్- క్యాపిటల్ మార్కెట్ ఎక్స్‌పోజర్) డైరెక్షన్స్, 2025' ప్రకారం.. ఐపీఓ, ఎఫ్‌పీఓ, ఈఎసఓపీలో భాగంగా షేర్ల కొనుగోలుకు బ్యాంకులు.. వ్యక్తికి రూ.25 లక్షల వరకు రుణం మంజూరు చేయవచ్చు. ప్రస్తుతం ఈ పరిమితి రూ.10 లక్షలుగా ఉంది. అయితే, పబ్లిక్ ఆఫరింగ్ లేదా ఈఎసఓపీ సబ్‌స్క్రిప్షన్ విలువలో బ్యాంకుల రుణ వాటా 75 శాతానికి మించకూడదని, మిగతా 25 శాతం రుణగ్రహీత సమకూర్చుకోవాలని ఆర్‌బీఐ స్పష్టం చేసింది. అలాగే, పబ్లిక్ ఆఫరింగ్స్, ఈఎసఓపీలో భాగంగా రుణగ్రహీతకు కేటాయించబడే షేర్లపై బ్యాంకులకు ధరావతు హక్కు కల్పించాలని, ఆ షేర్లను కేటాయించాక రుణగ్రహీత వాటిని బ్యాంకు వద్ద తనఖా పెట్టాల్సి ఉంటుదని తెలిపింది.సెక్యూరిటీల తనఖాపై రూ.కోటి వరకు రుణం: ప్రభుత్వ సెక్యూరిటీలు, మ్యూచువల్ ఫండ్లు, ప్రభుత్వ బాండ్లు, లిస్టెడ్ కంపెనీల షేర్లు, లిస్టెడ్ కన్వర్టబుల్ డెట్ సెక్యూరిటీలు, అధిక రేటింగ్ కలిగిన రుణ పత్రాల తనఖాపై వ్యక్తులకు బ్యాంకులు రూ.కోటి వరకు రుణం మంజూరు చేయవచ్చని ఆర్‌బీఐ ప్రతిపాదించింది. ప్రస్తుతం ఈ పరిమితి రూ.20 లక్షలుగా ఉంది.

కంపెనీల కొనుగోళ్ల ఫండింగ్‌కు మార్గదర్శకాలు

కంపెనీల కొనుగోళ్ల కోసం అందించే రుణాల మొత్తం బ్యాంకు టియర్-1 క్యాపిటల్‌లో 10 శాతానికి మించకూడదు.

కొనుగోలు ఒప్పందం విలువలో 70 శాతం వరకు బ్యాంకులు రుణం మంజూరు చేయవచ్చు. మిగతా 30 శాతం కంపెనీయే సమకూర్చుకోవాల్సి ఉంటుంది.

గత మూడేళ్లుగా లాభాలు ఆర్జిస్తూ, సంతృప్తికరమైన నెట్‌వర్త్ కలిగిన లిస్టెడ్ కంపెనీలకు మాత్రమే రుణాలు ఇవ్వాలి.

## అమెరికాలో స్థానికులకు ఉద్యోగాలు..

## టాటా టెక్ కీలక నిర్ణయం



ఇంటర్నెట్ డెస్క్: హెచ్-1బీ వీసా విధానంపై ట్రంప్ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతున్న నేపథ్యంలో పారిశ్రామిక దిగ్గజం టాటా టెక్నాలజీస్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై అమెరికాలో స్థానిక ఉద్యోగులను నియమించుకోవడంపై దృష్టి పెడతామని తాజాగా పేర్కొంది. విదేశీ నిపుణులపై ఆధారపడటాన్ని తగ్గిస్తామని తెలిపింది. ఈ విషయాన్ని సంస్థ సీఈఓ వారెన్ హారిస్ అంతర్జాతీయ మీడియాకు తెలిపారు %అమెరికాలో ఉపాధి కల్పించే అతిపెద్ద ప్రైవేటు సంస్థ వాల్‌మార్ట్ ఇప్పటికే హెచ్-1బీ వీసాదారులను నియమించుకోవడాన్ని తాత్కాలికంగా నిలిపివేసింది. ట్రంప్ ప్రభుత్వం విధించిన లక్ష డాలర్ల ఫీజు ఈ నిర్ణయానికి కారణమని తెలిపింది. ఉద్యోగ ఉపాధి అవకాశాల్లో అమెరికన్లకే తొలి ప్రాధాన్యం ఇవ్వాలని ట్రంప్ ప్రభుత్వం పేర్కొంటోంది. అమెరికన్లను విదేశీ ఉద్యోగులతో భర్తీ చేయరాదని అమెరికా అధికారులు పదే పదే హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో టాటా టెక్ నిర్ణయానికి ప్రాధాన్యం ఏర్పడింది.ప్రభుత్వ గణాంకాల ప్రకారం, ప్రస్తుతం హెచ్-1బీ వీసాదారుల్లో భారతీయుల వాటా ఏకంగా 75 శాతం. అయితే, అధికారులు నిబంధనలను కఠినతరం చేయడం, వీసా ఖర్చులు పెరగడంతో అనేక సంస్థలు హెచ్-1బీ వీసాస్పాన్సర్‌షిప్‌ను తాత్కాలికంగా విరమించుకున్నాయి.

TGTEL/25/A0348 TITLE: Sandhesham Times 3-82,Ananthagiri, Singavaram, SURYAPET, Telangana,508 206 Gmail : sandeshamtimes@gmail.com Website:https://sandeshamtimes.com Publisher Press (Name & Address) SUNDAY PRINTING PRESS 3-4297,SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADHESH-522 006